RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | శనివారం, మే 2, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 25 | పేజీలు: 8 | వెల : రూ.1



## నోబుల్ రేసులో ట్రంప్

# జూన్ 2 నాటికి జర్నలిస్ట్ల ఇళ్ల స్థలాల సమస్యకు పరిష్కారం

### న్యాయపరమైన చిక్కుల్లేకుండా ఇళ్లస్థలాలు

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్ :వాయిస్ టుడే : అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిజాయితీ, చిత్తశుద్ధితో ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే పలు సందర్భాలలో ఇచ్చిన హామీల మేరకు అందరి అభిప్రాయాలను సేకరించి వచ్చేనెల 2వ తేదీనాటికి ఒక కొలిక్కి తీసుకువస్తామని వెల్లడించారు. శుక్రవారం నాడు సచివాలయంలోని తన ఛాంబర్‌లో జవహర్‌లాల్ నెహ్రూ హౌసింగ్, జర్నలిస్ట్స్ హౌసింగ్, డెక్కన్ జర్నలిస్ట్స్ , తెలంగాణ హౌసింగ్ సొసైటీలతో మంత్రి సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ కేంద్రంగా ఉన్న జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలు ఎప్పుడు ఏర్పాటయ్యాయి, అందులో సభ్యుల సంఖ్య, సభ్యత్వానికి అర్హతలు, ఇతర అన్ని అంశాలపై మంత్రి సొసైటీ సభ్యులు అడిగి తెలుసుకున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీ మినహా మిగిలిన మూడు సొసైటీలలో సుమారు 2,424 మంది అర్హులైన జర్నలిస్టులు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ.. జర్నలిస్టులు అందరూ ఒకేతాటిపై ఉంటే సమస్యల పరిష్కారం సులువు అవుతుందని, అన్ని సొసైటీలు కలిపి ఒకే వేదికపైకి వచ్చి జేఏసీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జర్నలిస్టు సంఘాలలో సభ్యులు కాని అర్హులైన జర్నలిస్టులకు కూడా ఇళ్ళ స్థలాలు ఇస్తామని చెబుతూ ఎలాంటి విమర్శలకు, అనుమానాలకు తావు లేకుండా ఇళ్ల స్థలాల మంజూరు జరిగేలా అందరూ సహకరించాలని కోరారు. గతంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలదేనని, ఇప్పుడు కూడా ప్రజా ప్రభుత్వం వచ్చాక 18 ఏళ్లుగా పరిష్కారం కాని జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఇళ్ల సమస్యను కొలిక్కి తీసుకువచ్చి రవీంద్ర భారతిలో జర్నలిస్టుల కుటుంబాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి భూమి అప్పగించినప్పటికీ న్యాయవివాదాల కారణంగా సమస్య మళ్లీ మొదటికి వచ్చిందని

(మిగతా 2వ పేజీలో)



# చెన్నైలో హంగ్ లెక్కలు

## సీఎం ఎవరనే అంశంపై బెట్టింగ్స్

చెన్నై, మే 1, (వాయిస్ టుడే) : తమిళనాడులో గందరగోళ ఎగ్జిట్ పోల్స్ తో మధ్యేమార్గంగా హంగ్ వస్తుందని అందరూ ఫీలవుతున్నారు. టీవీకే, అన్నాడీఎంకే కూడా అదే నిర్ణయానికి వచ్చి తెర వెనుక చర్చలు ప్రారంభించాయి. ముఖ్యంగా అధికార డిఎంకె కూటమికి, అన్నాడీఎంకే కూటమికి మధ్య గట్టి పోటీ ఉండటంతో పాటు, తొలిసారి ఎన్నికల బరిలోకి దిగిన విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం నిర్ణయాత్మక శక్తిగా మారే సూచనలు కనిపిస్తున్నాయి.ప్రధాన ప్రతిపక్షం అన్నాడీఎంకే , విజయ్ పార్టీ టీవీకే మధ్య తెరవెనుక రాయబారాలు మొదలైనట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సంఖ్యాబలం కోసం ఈ రెండు పార్టీలు చేతులు కలిపేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఎగ్జిట్ పోల్స్ గందరగోళంగా ఉన్నప్పటికీ, అన్నాడీఎంకే , టీవీకే కలిస్తే అధికారం చేపట్టేందుకు సరిపడా నంబర్స్ వస్తాయని ఆయా పార్టీల నేతలు లెక్కలు వేసుకుంటున్నారు. ఫలితాల అనంతరం సంక్లిష్ట పరిస్థితి తలెత్తితే సమయం వృథా చేయకుండా వెంటనే కార్యాచరణలోకి దిగాలని ఇరు పార్టీల అగ్రనాయకత్వం భావిస్తోంది. ఈ పొత్తులో అత్యంత కీలకమైన అంశం ముఖ్యమంత్రి పదవి . విజయ్ తనను తాను సీఎం అభ్యర్థిగా ప్రకటించుకోగా, అన్నాడీఎంకే తరపున పళనిస్వామి రేసులో ఉన్నారు. ఈ ప్రతిష్టంభనను తొలగించడానికి ఇరు పార్టీల మధ్య ఒక మధ్యేమార్గంపై చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. ఏ పార్టీకి ఎక్కువ సీట్లు వస్తే, ఆ పార్టీకే సీఎం పదవి దక్కాలని, రెండో పెద్ద పార్టీకి డిప్యూటీ సీఎం పదవితో పాటు

(మిగతా 2వ పేజీలో)

# హ్యామ్ మోడల్ రోడ్లలో పెద్దఎత్తున అవినీతి: హరీష్‌రావు



హైదరాబాద్ : అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా హ్యామ్ మోడల్ రోడ్లలో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతుందని ఆధారాలతో సహా మేము బయట పెట్టాం. ఆర్ అండ్ బీ , పంచాయతీ రాజ్ లో 25 టెండర్ లను ఎక్సెస్ టెండర్ లతో కొందరికి మాత్రమే కట్టబెట్టేందుకు సిద్ధమయ్యారని ఆనాడే చెప్పామని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. శుక్రవారం అయన మీడియాతో మాట్లాడారు. మేము చెప్పింది నిజమైంది, హ్యామ్ మోడల్ రోడ్ల టెండర్ లో 25 శాతం ఎక్సెస్ తో టెండర్ వేశారు. హ్యామ్ మోడల్ రోడ్లలో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతుంది. =ఒదీ లో 11 వేల కోట్లకు టెండర్ పిలిస్తే ఎక్సెస్ తో కలిసి దాదాపుగా 15 వేల కోట్ల రూపాయల వరకు పోయింది.పంచాయతీ రాజ్ లో 6 వేల కోట్లతో టెండర్ పిలిస్తే దాదాపుగా 7 నుంచి 8 వేల కోట్ల రూపాయల వరకు అవుతుంది .ఎక్సెస్ టెండర్ వల్ల 5 వేల కోట్ల రూపాయల భారం ప్రభుత్వం పై పడుతుంది.హ్యామ్ మోడల్ రోడ్ల కోసం 60 శాతం బ్యాంకు నుంచి

(మిగతా 2వ పేజీలో)

# సీఎం రేవంత్ రెడ్డి మే డే శుభాకాంక్షలు



హైదరాబాద్ : శ్రమజీవుల కష్టానికి గౌరవం, గుర్తింపునిచ్చే 'అంతర్జాతీయ కార్మిక దినోత్సవం' (మీఎ ఋఎ) సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కార్మిక లోకానికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. కష్టం చేసిన ప్రతి చేతి విలువను గుర్తించి, సమానత్వం, న్యాయం, గౌరవం కోసం కలిసి ముందుకు సాగుదామని ముఖ్యమంత్రి గారు పిలుపునిచ్చారు. "ప్రతి కార్మికుడి చెమట చుక్కలో మన సమాజ భవిష్యత్తు దాగి ఉంది. కార్మికుల అంకితభావం, కష్టపడే మనస్తత్వం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిగా నిలుస్తుంది. వ్యవస్థీకృత, అసంఘటిత కార్మికుల హక్కులను కాపాడటంలో ప్రజాప్రభుత్వం నిరంతరం పాటుపడుతుంది" అని చెప్పారు. కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తున్నదని పేర్కొన్నారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం ప్లాట్ఫామ్ ఆధారిత గిగ్ వర్కర్స్ చట్టం, వారికి రూ. 5 లక్షల ప్రమాద బీమా అమలు చేశామని తెలిపారు. రాష్ట్రంలో ఏళ్ల తరబడి ప్రభుత్వ శాఖల్లో పెండింగ్లో ఉన్న కారుణ్య నియామకాలను భర్తీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ దేశానికే తలమానికంగా ఉన్న సింగరేణి కార్మికులకు, దసరా, దీపావళి పండుగలకు ముందే బోనస్ చెల్లించడం జరిగిందన్నారు. సింగరేణి చరిత్రలో తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 5 వేలు చొప్పున బోనస్ ఇచ్చినట్టు గుర్తు చేశారు. దాంతోపాటు, పలు బ్యాంకుల సహకారంతో కార్మికులకు కోటి రూపాయల బీమా సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించినట్టు వివరించారు. గల్ఫ్ దేశాల్లో పని చేసే తెలంగాణ కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. తెలంగాణ కార్మికులు ఆయా దేశాల్లో ఏ కారణంతో మరణించినా, వారి కుటుంబ సభ్యులకు రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందించడం వంటి అనేక కార్మిక సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి వివరించారు.

# వరంగల్‌లో బీఆర్ఎస్ రైతు సభ



హైదరాబాద్ మే 1, (వాయిస్ టుడే) : బీఆర్ఎస్ వరుసగా బహిరంగసభలు నిరవహించాలని అనుకుంటోంది. జీవన్ రెడ్డి చేరికసభ పార్టలో కొంత జోష్ నింపిందని అనుకుంటున్న ఆ పార్టీ హైకమాండ్ కొత్తగా వరంగల్ లో బహిరంగసభ నిర్వహించాలని ప్లాన్ చేసతోంది. దీనికి రైతు సభగా నామకరణం చేస్తున్నారు. రైతుల సమస్యలపై ఈ సభను నిర్వహిస్తారు. అయితే ఈ సభలకు కేసీఆర్ హాజరవుతారా లేదా అన్నది ఇంకా సస్పెన్స్ గానే ఉంది.తెలంగాణ రాజకీయాల్లో తిరిగి పుంజుకోవడమే లక్ష్యంగా బీఆర్ఎస్ అధిష్టానం సరికొత్త కార్యాచరణకు సిద్ధమవుతోంది. జగిత్యాల నేత జీవన్ రెడ్డి కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరడం.. ఆ సందర్భంగా నిర్వహించిన సభ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఇదే ఊపును కొనసాగించేందుకు వరంగల్ వేదికగా భారీ రైతు బహిరంగ సభ నిర్వహించేందుకు గులాబీ దళం ప్లాన్ చేస్తోంది. ఈ సభ ద్వారా అటు రైతు సమస్యలను ఎండగట్టడంతో పాటు, ఇటు పార్టీ క్యాడర్‌లో భరోసా నింపాలని హైకమాండ్ భావిస్తోంది.వరంగల్ సభకు సంబంధించి ఇప్పుడు అందరి దృష్టి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరుపైనే ఉంది. నేరుగా గ్రౌండ్ లోకి దిగే రాజకీయాలు ఆయన చేయరు. గతంలోనూ చేయలేదు కానీ ఇప్పుడు పార్టీ వ్యవహారాలను రోజువారీగా కూడా

(మిగతా 2వ పేజీలో)



# బీఆర్ఎస్‌లో సెగలు రేపుతున్న టిఆర్ఎస్

### షాద్‌నగర్‌లో కవిత పార్టీకి పెరుగుతున్న ఆదరణ

### బీఆర్ఎస్ నేతల చూపు కొత్త టిఆర్ఎస్ వైపు..?

వాయిస్ టుడే :హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపుతూ, కల్వకుంట్ల కవిత స్థాపించిన "టిఆర్ఎస్" (తెలంగాణ రాష్ట్ర సేన) పార్టీ, భారత రాష్ట్ర సమితి లో ప్రకంపనలు సృష్టిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. ముఖ్యంగా షాద్‌నగర్ నియోజకవర్గంలో ఈ కొత్త పార్టీపై ఆసక్తి పెరుగుతుండటం గమనార్హం. స్థానికంగా కొందరు బీఆర్ఎస్ కీలక నేతలు, కార్యకర్తలు కవిత పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారనే ప్రచారం జోరందుకుంది. సాధారణ ప్రజల్లో కూడా ఈ కొత్త రాజకీయ వేదికపై ఆసక్తి కనిపిస్తోందని సమాచారం. దీంతో భవిష్యత్తులో షాద్‌నగర్ రాజకీయాల్లో కీలక మార్పులు చోటుచేసుకునే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించిన కవిత, మహిళలను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన నాయకురాలిగా గుర్తింపు పొందారు. తెలంగాణ జాగృతి ద్వారా బతుకమ్మ వంటి సాంస్కృతిక ఉద్యమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి,

(మిగతా 2వ పేజీలో)

# తెలంగాణపై బీజేపీ నజర్



హైదరాబాద్ ,మే1, (వాయిస్ టుడే) : తెలంగాణ రాజకీయాల్లో మరోసారి వేడి రాజుకుంది. ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ఖరారు కావడంతో రాష్ట్ర బీజేపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మోదీ తొలిసారి తెలంగాణ గడ్డపై అడుగుపెడుతుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. మే 10న హైదరాబాద్ వేదికగా జరగనున్న ఈ పర్యటన కేవలం ప్రభుత్వ కార్యక్రమాలకే పరిమితం కాకుండా, రాబోయే ఎన్నికలకు శంఖారావంగా మారుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.మే 10న హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు బీజేపీ సర్వసన్నద్ధమవుతోంది. ఈ సభకు 'జానగ్రహ సభ' అని పేరు పెట్టింది. గత ఎన్నికల్లో సాధించిన విజయాలు, ప్రభుత్వ వ్యతిరేకతను తమకు అనుకూలంగా మార్చుకోవాలనే లక్ష్యంతో ఈ పేరును ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ఈ సభ ద్వారా రాష్ట్రంలోని

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ ఆఫ్ ప్రజలు

శనివారం, మే 2, 2026

# తెలంగాణపై బీజేపీ నజర్

అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ పార్టీలపై నేరుగా విమర్శనాస్త్రాలు సంధించే అవకాశం ఉంది. రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున జన సమీకరణ చేసి, కేడర్‌లో నూతన ఉత్తేజాన్ని నింపాలని హైకమాండ్ భావిస్తోంది.రాజకీయ సభతో పాటు, హైదరాబాద్ పరిధిలో దాదాపు రూ.7,700 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. మౌలిక సదుపాయాలు, రవాణా, ఇతర ప్రజాహిత కార్యక్రమాలకు సంబంధించిన ఈ భారీ కేటాయింపుల ద్వారా తెలంగాణ అభివృద్ధిపై కేంద్రం ప్రత్యేక దృష్టి సారించిందనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ భావిస్తోంది.ఈ ఏడాది జరగనున్న జీహెచ్ఎంసీ మేయర్ ఎన్నికలే లక్ష్యంగా బీజేపీ తన అడుగులు వేస్తోంది. గత ఎన్నికల్లో అనూహ్య రీతిలో పుంజుకున్న బీజేపీ, కాంగ్రెస్‌ను మూడో స్థానానికి పరిమితం చేసి ప్రధాన ప్రతిపక్షంగా నిలిచింది. ఈసారి ఎలాగైనా మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఉంది. మే 4న విడుదలయ్యే ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో బీజేపీ ఘనవిజయం సాధిస్తుందని ఆ పార్టీ నమ్మకంగా ఉంది. ఆ గెలుపు ఉత్సాహంతో తెలంగాణలో 'ఆపరేషన్ తెలంగాణ'ను ప్రారంభించి, దక్షిణాదిలో తన పట్టును మరింత బిగించాలని చూస్తోంది.కర్ణాటక తర్వాత దక్షిణాదిలో తెలంగాణనే తమకు అనుకూలమైన రాష్ట్రమని బీజేపీ మొదటి నుంచీ చెబుతోంది. అయితే, రాష్ట్ర పార్టీలో ఉన్న అంతర్గత విభేదాలు కొంతకాలంగా ఇబ్బందికరంగా మారాయి. ఈ నేపథ్యంలోనే కేంద్ర నాయకత్వం నేరుగా రంగంలోకి దిగింది. వర్గపోరుకు చెక్ పెట్టి, పార్టీని బలోపేతం చేసేందుకు హైకమాండ్ ప్రత్యేక కార్యాచరణను రూపొందించింది. ప్రధాని మోదీ పర్యటన ద్వారా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసి, కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల వైఫల్యాలను ఎండగట్టాలని పిలుపునివ్వనున్నారు.మొత్తానికి మే 10న జరిగే ప్రధాని మోదీ పర్యటన తెలంగాణ రాజకీయాల్లో పెను మార్పులకు నాంది పలుకుతుందా? 'జానగ్రహ సభ' ద్వారా బీజేపీ తన సత్తా చాటుతుందా? అనేది ఇప్పుడు అత్యంత ఆసక్తికరంగా



మారింది. ఒకవైపు అభివృద్ధి పనులు, మరోవైపు రాజకీయ ఎత్తుగడలతో తెలంగాణను కైవసం చేసుకునేందుకు కమలనాథులు వేస్తున్న స్కెచ్ ఏ మేరకు పారుతుందో వేచి చూడాలి.

# నోబుల్ రేసులో ట్రంప్



న్యూయార్క్, మే 1, (వాయిస్ టుడే) ప్రపంచంలోనే అత్యున్నత పురస్కారంగా భావించే నోబెల్ శాంతి బహుమతి 2026 సందడి మొదలైంది. ఈ ఏడాది ప్రతిష్ఠాత్మకమైన ఈ పురస్కారం కోసం మొత్తం 287 మంది అభ్యర్థులు నామినేట్ అయినట్లు నార్వేజియన్ నోబెల్ కమిటీ అధికారికంగా ధ్రువీకరించింది. అయితే ఈ జాబితాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరు కూడా ఉందనే వార్తలు బలంగా వినిపిస్తున్నాయి. అంతర్జాతీయంగా అనేక యుద్ధ వాతావరణాలు కొనసాగుతున్న తరుణంలో.. ఈసారి నోబెల్ విజేత ఎవరన్నది సర్వత్రా ఉత్కంఠ రేపుతోంది. ముఖ్యంగా ట్రంప్‌నకు ఈసారి అయినా ఈ బహుమతి దక్కుతుందా లేదా అని అంతా అనుకుంటున్నారు.నోబెల్ కమిటీ సెక్రటరీ క్రిస్టియన్ బెర్గ్ హార్ప్‌వికెన్ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈసారి నామినేట్ అయిన వారిలో 208 మంది వ్యక్తులు ఉండగా.. 79 సంస్థలు ఉన్నాయి. గత ఏడాదితో పోలిస్తే ఈ జాబితాలో అనేక కొత్త పేర్లు చేరాయి. లోకమంతటా జరుగుతున్న సంఘర్షణల నేపథ్యంలో.. శాంతి కోసం కృషి చేస్తున్న వివిధ రంగాల ప్రముఖులను ఈ జాబితాలోకి తీసుకున్నారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరు ఈ రేసులో ఉండటంపై విస్తృత చర్చ జరుగుతోంది. ఇప్పటికే ఇజ్రాయెల్, పాకిస్థాన్, కంబోడియా దేశాలకు చెందిన అగ్రనేతలు ట్రంప్ పేరును నోబెల్ పురస్కారానికి నామినేట్ చేసినట్లు బహిరంగంగా ప్రకటించారు. అయితే నోబెల్ కమిటీ నిబంధనల ప్రకారం నామినేట్ అయిన వారి పేర్లను 50 ఏళ్ల వరకు అధికారికంగా వెల్లడించరు. అందుకే ట్రంప్ పేరు ఫైనల్ లిస్టులో ఉందా లేదా అన్నది రహస్యంగానే ఉంది. కానీ అంతర్జాతీయ మీడియా సంస్థ రాయిటర్స్ నివేదిక ప్రకారం.. ట్రంప్ ఈ రేసులో ఉండే అవకాశాలు మెండుగా ఉన్నట్లు తెలిపారు.శాంతి బహుమతి కోసం బెట్టింగ్ సైట్లలో కూడా పలు పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. రష్యా ప్రతిపక్ష నేత దివంగత అలెక్సీ నావల్నీ సతీమణి యూలియా నావల్నాయ, క్రైస్తవ మత గురువు పోప్ లియో, సుడాన్ యుద్ధ బాధితులకు సాయం చేస్తున్న ఎమర్జెన్సీ రెస్పాన్స్ రూమ్స్ అనే స్వచ్ఛంద సంస్థతో పాటు పలువురు మానవ హక్కుల కార్యకర్తలు, పర్యావరణ వేత్తలు కూడా ఈ జాబితాలో ఉన్నట్లు తెలుస్తోంది.శాంతి బహుమతి విజేతను అక్టోబర్ 9వ తేదీన అధికారికంగా ప్రకటిస్తారు. డిసెంబర్ 10వ తేదీన నార్వే రాజధాని ఓస్లోలో జరిగే అట్టహాసమైన వేడుకలో పురస్కారాన్ని అందజేస్తారు. శాంతి స్థాపనలో కీలక పాత్ర పోషించిన వారికి దక్కే ఈ అవార్డు.. ఈసారి ట్రంప్ వంటి రాజకీయ దిగ్గజానికి దక్కుతుందా లేక ప్రజాసేవలో ఉన్న సామాన్యులను వరిస్తుందా అనేది తెలియాలంటే మరికొన్ని నెలలు వేచి చూడాలి.

## అసెంబ్లీకి తాగి వచ్చారా? పంజాబ్ సీఎం భగవంత్ మాన్‌పై బీజేపీ, కాంగ్రెస్ ఫైర్

**పంజాబ్ సీఎం భగవంత్ మాన్‌పై ప్రతిపక్షాల తీవ్ర ఆరోపణలు**

**అసెంబ్లీకి మద్యం సేవించి వచ్చారని బీజేపీ, కాంగ్రెస్ విమర్శలు**

**సీఎం తీరు పంజాబ్ ప్రతిష్టను దెబ్బతీస్తోందన్న కాంగ్రెస్**

**మత్తు పదార్థాల రహిత రాష్ట్రంగా మారుస్తానన్న హామీని నేతలు గుర్తుచేశారు**

**ఆరోపణల నడుమ అసెంబ్లీలో విశ్వాస పరీక్షలో నెగ్గిన సీఎం మాన్**



పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ రాష్ట్ర అసెంబ్లీకి మద్యం సేవించి వచ్చారంటూ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించాయి. పంజాబ్‌ను మత్తు పదార్థాల రహిత రాష్ట్రంగా మారుస్తానని చెప్పిన ముఖ్యమంత్రే ఇలా ప్రవర్తించడం సిగ్గుచేటని ఇరు పార్టీల నేతలు మండిపడ్డారు. ఈ ఘటనపై ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా తీవ్రంగా స్పందించారు. "రాజ్యాంగంపై ప్రమాణం చేసి, ప్రజాస్వామ్య దేవాలయాలైన అసెంబ్లీ, పార్లమెంట్ ప్రాంగణంలో మద్యం మత్తులో తూలడం అత్యంత దారుణం. భగవంత్ మాన్ చర్య చాలా సిగ్గుచేటు" అని ఆయన విమర్శించారు. పంజాబ్ యువతను సీఎం మాన్ మత్తులోకి నెడుతున్నారని, ఢిల్లీలోనూ ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఇదే సంస్కృతిని ప్రారంభించారని ఆరోపించారు. పంజాబ్ కాంగ్రెస్ అధ్యక్షుడు అమరీందర్ సింగ్ రాజా వారింగ్ మాట్లాడుతూ.. "ముఖ్యమంత్రే సభా నిబంధనలు పాటించకపోతే ఇంకెవరు పాటిస్తారు? ఈ ఆరోపణలు నిజం కాకపోతే, సీఎం తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలి. ఇటువంటి చర్యల వల్ల పంజాబ్ ప్రతిష్ఠ దెబ్బతింటోంది" అని అన్నారు. ఆప్ ప్రభుత్వం ఒత్తిడిలో ఉందని, సొంత ఎమ్మెల్యేలనే నమ్మలేని స్థితిలో ఉందని ఆయన వ్యాఖ్యానించారు. పంజాబ్ ప్రతిపక్ష నేత ప్రతాప్ సింగ్ బజ్వా మాట్లాడుతూ, "దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్లలో ఒక ముఖ్యమంత్రిపై ఇంత తీవ్రమైన ఆరోపణ రావడం ఇదే తొలిసారి. దీనిపై వివరణ ఇచ్చే అవకాశాన్ని ఆయన వినియోగించుకోలేదు. అంటే మా ఆరోపణ నిజమని రుజువైంది" అని పేర్కొన్నారు. అయితే, ఈ ఆరోపణలు, విమర్శల నడుమ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ సభలో ప్రవేశపెట్టిన విశ్వాస తీర్మానం ఏకగ్రీవంగా నెగ్గడం గమనార్హం.



## డీజీపీగా సీవీ ఆనంద్ బాధ్యతలు

హైదరాబాద్, మే 1, (వాయిస్ టుడే) : శుక్రవారం డీజీపీ ఆఫీసుకు చేరుకునప్న ఆనంద్ కు డీజీపీ కార్యాలయానికి చేరుకున్న సీవీ ఆనంద్ కు ఉన్నతాధికారులు సాదరంగా ఆహ్వానం పలికారు. పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం, ఆయన తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు.1991 బ్యాచ్‌కు చెందిన ఆయనకు క్షేత్రస్థాయి నుండి అత్యున్నత స్థాయి వరకు విశేషమైన అనుభవం ఉంది. వరంగల్, ఆదిలాబాద్, నిజామాబాద్ వంటి జిల్లాల్లో పనిచేసిన సమయంలో మావోయిస్టు సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని శాంతిభద్రతలను కాపాడారు. హైదరాబాద్, సైబరాబాద్ కమిషనర్‌గా పనిచేస్తూ నగర భద్రతలో తనదైన ప్రత్యేక శైలిని ప్రదర్శించారు.సీవీ ఆనంద్ అంటేనే టెక్నాలజీకి మారుపేరు. ఈ-చలాన్, స్పీడ్ గన్స్ వంటి వ్యవస్థలను ప్రవేశపెట్టి ట్రాఫిక్ విభాగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారు. రివర్సిబుల్ లేన్లు, ఫ్రీ లెఫ్ట్ వంటి విధానాల ద్వారా వాహనదారుల ఇబ్బందులను తగ్గించడంలో ఆయన విజయం సాధించారు. ఇప్పుడు పూర్తిస్థాయి డీజీపీగా రాష్ట్రవ్యాప్తంగా సైబర్ సెక్యూరిటీ, డ్రగ్స్ నియంత్రణ మరియు ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ఆయన ఎలాంటి వినూత్న వ్యూహాలను రూపొందిస్తారోనని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## బెంగాల్ లో రేపు 15 చోట్ల రీపోలింగ్... ఆ 2 నియోజకవర్గాల్లో హైటెన్షన్!

పశ్చిమ బెంగాల్‌లోని దక్షిణ 24 పరగణాల జిల్లాలో ఎన్నికల అక్రమాలు చోటుచేసుకున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) కీలక నిర్ణయం తీసుకుంది. మగ్రాహట్ (పశ్చిమ్), డైమండ్ హార్బర్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 15 పోలింగ్ బూత్‌లలో రీపోలింగ్ నిర్వహించాలని శుక్రవారం ఆదేశించింది. పోలింగ్ రోజున ఈ కేంద్రాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని రిటర్నింగ్ అధికారులు, జనరల్ అబ్జర్వర్లు ఇచ్చిన నివేదికల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఈసీఐ ఒక ప్రకటనలో తెలిపింది. ఏప్రిల్ 29న రెండో దశలో పోలింగ్ జరిగిన ఈ నియోజకవర్గాల్లో శుక్రవారమే రీపోలింగ్ జరగనుంది. రీపోలింగ్ జరగనున్న 15 బూత్‌లలో 11 మగ్రాహట్ (పశ్చిమ్) నియోజకవర్గంలో ఉండగా, మిగిలిన 4 డైమండ్ హార్బర్ పరిధిలో ఉన్నాయి. ఇదిలా ఉండగా, ఇదే జిల్లాలోని ఫల్టా అసెంబ్లీ నియోజకవర్గంలో కూడా దాదాపు 30 పోలింగ్ బూత్‌లలో రీపోలింగ్ జరిగే అవకాశం ఉందని ముఖ్య ఎన్నికల అధికారి కార్యాలయ వర్గాలు సూచిస్తున్నాయి. ఫల్టాలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి పేరు, గుర్తు పక్కన ఉన్న ఈవీఎం బటన్ పనిచేయడం లేదని వచ్చిన ఫిర్యాదులపై ఈసీఐ సమగ్ర విచారణకు ఆదేశించింది. ఈసీ నియమించిన ప్రత్యేక పరిశీలకుడు సుబ్రత్ గుప్తా స్వయంగా గురువారం క్షేత్రస్థాయిలో పర్యటించి, విచారణ జరిపారు. సుదీర్ఘ విచారణ అనంతరం, ఆయన ఫల్టాలోని 30 బూత్‌లలో రీపోలింగ్ నిర్వహించాలని సిఫార్సు చేసినట్లు సమాచారం. గతంలో ఫల్టా నియోజకవర్గం మొత్తం రీపోలింగ్ జరపాలని బీజేపీ డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 29న పోలింగ్ జరగడానికి ముందు నుంచే ఇక్కడ తృణమూల్ కాంగ్రెస్, బీజేపీ మద్దతుదారుల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. పోలింగ్ రోజున కూడా అక్కడక్కడా హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి.



## జూన్ 2 నాటికి జర్నలిస్ట్‌ల ఇళ్ల స్థలాల సమస్యకు పరిష్కారం

గుర్తు చేశారు. జర్నలిస్ట్‌ల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకొని జూన్ 2వ తేదీ నాటికి కొలిక్కి తీసుకువస్తామని తెలిపారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు సానుకూల దృక్పథంతో ఉన్నారని ఫ్యూచర్ సిటీలో ఎమ్మెల్యేలు, బ్యూరో క్రాట్స్‌తో పాటే హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు కూడా ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధులతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వారికి సూచన ప్రాయంగా వెల్లడించి సొసైటీలో ఒక తీర్మానం చేసి ప్రభుత్వానికి అందజేయాలని సూచించారు. 18 సంవత్సరాల క్రితమే ఇంటి స్థలాల కోసం ప్రతిసభ్యుడు రెండు లక్షల రూపాయిల చొప్పున చెల్లించారని దీనిని దృష్టిలో పెట్టుకొని ఇళ్ల స్థలాల కేటాయింపులో తమ సొసైటీకి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా సభ్యులు మంత్రిని కోరారు. సమావేశంలో మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమీషనర్ జి. ముకుంద రెడ్డి, సిపీఆర్‌వో మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నైలో హంగ్ లెక్కలు

కీలక శాఖలు కేటాయించాలని ప్రాథమికంగా ఒక అవగాహనకు వచ్చినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అధికారాన్ని పంచుకోవడం ద్వారా డిఎంకెను అడ్డుకోవచ్చునేది వీరి ప్రధాన వ్యూహంగా కనిపిస్తోంది.ప్రస్తుతానికి ఇవన్నీ ప్రాథమిక చర్చలు , ఊహాగానాలే. మే 4న వెలువడే అసలు ఫలితాలపైనే అందరి దృష్టి నెలకొంది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలు నిజమై హంగ్ ఏర్పడితే మాత్రం తమిళ రాజకీయం మలుపులు తిరగడం ఖాయం. ఒకవేళ టీవీకే ఊహించిన దానికంటే ఎక్కువ సీట్లు సాధిస్తే విజయ్ సీఎం పదవికి పట్టుబట్టే అవకాశం ఉంది, అదే సమయంలో అన్నాడీఎంకే తన పాత వైభవాన్ని చాటుకుంటే పళనిస్వామి పట్టు సడలించేలా లేరు కౌంటింగ్ తర్వాత వచ్చే నంబర్ గేమ్ ఆధారంగానే తమిళనాడు తదుపరి ముఖ్యమంత్రి ఎవరనేది తేలనుంది.

## హ్యామ్ మోడల్ రోడ్లలో పెద్దఎత్తున అవినీతి: హరీష్‌రావు

అప్పు తెచ్చి 30 ఇన్స్టాల్ మెంట్ లో 15 సంవత్సరాల పాటు వడ్డీతో సహా బ్యాంకుకు చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు. ఇలాంటి నిర్ణయాల వల్ల ప్రజల పై తీవ్రమైన భారంతో పాటుగా రాబోయే ప్రభుత్వాల పై తీవ్రమైన భారం పడుతుంది. రేవంత్ రెడ్డి ప్రత్యక్షంగా చేసే అప్పులతో పాటుగా, పరోక్షంగా అప్పులు చేస్తున్నాడు.ఈ టెండర్ లలో 10 శాతం మొబిలైజేషన్ అడ్వాన్సులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ప్రాణహిత చేవెళ్ల కోసం మొబిలైజేషన్ అడ్వాన్సుల విధానాన్ని తెచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వం. ఇది జలయజ్ఞం కాదు ధనయజ్ఞం అని ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రేవంత్ రెడ్డి పోరాడాడు. అప్పుడు అలా మాట్లాడిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు మొబిలైజేషన్ అడ్వాన్సుల విధానాన్ని తెచ్చాడు. 2014 బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే మొబిలైజేషన్ అడ్వాన్సులు విధానాన్ని రద్దు చేశాం. మా హయంలో 5 శాతం కంటే ఎక్కువగా టెండర్ ఉంటే వెంటనే రీ కాల్ చేసేవాళ్ళం. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం 25 శాతం టెండర్ ఎక్సెస్ వేస్తున్న పట్టించుకోవడం లేదు . ఎక్సెస్ టెండర్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. టెండర్ లు అన్ని రీ కాల్ చెయ్యాలని డిమాండ్ చేస్తున్నాము. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ధనాన్ని కొల్లగొడుతుంది. ఇదే విషయాన్ని అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆధారాలతో సహ మేము వివరించామని అన్నారు. రేవంత్ రెడ్డి ఇవ్వాళ ఉంటాడు, రేపు పోతాడు . ఎక్సెస్ టెండర్ ల వల్ల రాష్ట్ర ప్రభుత్వ ఖజానా పై భారం పడుతుంది. ఈ టెండర్ లలో ఒక కంపెనీకి 15 టెండర్ లు దక్కబోతున్నాయి. తొందరలోనే ఆధారాలతో సహ బయటపెడుతాను =ఒదీ లో రిటైర్ అయిన చీఫ్ ఇంజనీరింగ్ వెంకటేశ్వరరావు , పంచాయితీ రాజ్ చీఫ్ ఇంజనీర్ జోగారెడ్డి పదవి కాలం పొడిగించి ఈ టెండర్ ల ప్రక్రియ కొనసాగిస్తున్నారు. ప్రధానమైన ఇంజనీరింగ్ లో ముఖ్యమైన అధికారులను ఎక్స్ టెన్షన్ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అడ్వైజర్లు ఉండరని, ఎక్స్ టెన్షన్ ఉండదని మాట్లాడిన రేవంత్ రెడ్డి. అధికారంలోకి రాగానే ప్రధానమైన ఇంజనీరింగ్ డిపార్ట్ మెంట్ లో అధికారులను ఎక్స్ టెన్షన్ ఇస్తున్నారని ఆరోపించారు.

## వరంగల్‌లో బీఆర్ఎస్ రైతు సభ

పట్టించుకోవడంలేదు. పూర్తిగా కేటీఆర్‌కే అప్పగించారు. ఇప్పుడు ఎన్నికల మూడ్ వస్తున్నందున రైతుల రుణమాఫీ, కరువు పరిస్థితులు , ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యంపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు కేసీఆర్ స్వయంగా రంగంలోకి దిగాలని పార్టీ నేతలు కోరుతున్నారు. వరంగల్ వంటి కీలక ప్రాంతంలో కేసీఆర్ గళం విప్పితే రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ వాతావరణం మారుతుందని బీఆర్ఎస్ వర్గాలు ఆశాభావంతో ఉన్నాయి.రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న వ్యవసాయ సంక్షోభాన్ని ప్రధాన అజెండాగా మార్చుకోవాలని బీఆర్ఎస్ వ్యూహరచన చేస్తోంది. ముఖ్యంగా రైతు భరోసా అమలులో జాప్యం, పంట నష్టపరిహారం వంటి అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టడమే ఈ సభ ముఖ్య ఉద్దేశం. ఒకవేళ కేసీఆర్ ఈ సభకు హాజరైతే, ఆయన చేసే ప్రసంగం పార్టీకి పూర్వవైభవం తీసుకురావడానికి టానిక్ లా పనిచేస్తుందని ద్వితీయ శ్రేణి నాయకత్వం నమ్ముతోంది. ఇప్పటికే వరంగల్ చుట్టుపక్కల జిల్లాల నుంచి భారీగా జన సమీకరణ చేసేందుకు కసరత్తు మొదలైందికవిత పార్టీ నుంచి వచ్చే ముప్పు తగ్గించుకోవడానికి పార్టీ నుంచి వలసలను అడ్డుకోవడానికి కూడా ఇలాంటి భారీ సభలు అవసరమని గులాబీ అగ్రనాయకత్వం భావిస్తోంది. పార్టీ ఇంకా బలంగానే ఉందని, కేసీఆర్ నాయకత్వంపై ప్రజలకు నమ్మకం ఉందని నిరూపించడమే ఈ సభ వెనుక ఉన్న మరో పరమార్థం. అయితే కేసీఆర్ ఎంత యాక్టివ్‌గా ఉంటే.. పార్టీ క్యాడర్‌లో అంత ఉత్సాహం వస్తుంది

## బీఆర్ఎస్‌లో సెగలు రేపుతున్న టిఆర్ఎస్

తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి పరిచయం చేశారు. అనంతరం నిజామాబాద్ ఎంపీగా, ఎమ్మెల్సీగా సేవలందించారు. అయితే, రాజకీయ పరిణామాలు ఆమెకు ప్రతికూలంగా మారి, న్యాయపరమైన వ్యవహారాల్లో చిక్కుకుని జైలు జీవితం గడపాల్సి వచ్చింది. తరువాత కోర్టు ద్వారా నిర్దోషిగా బయటకు వచ్చిన కవిత, సొంత పార్టీలోనూ ప్రాధాన్యం కోల్పోయిన నేపథ్యంలో అసంతృప్తిని వ్యక్తం చేస్తూ చివరకు కొత్త రాజకీయ ప్రయాణం ప్రారంభించారు. తన కొత్త పార్టీకి "టిఆర్ఎస్" పేరును ఉపయోగించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. న్యాయపరమైన ఇబ్బందులు రాకుండా "తెలంగాణ రాష్ట్ర సమితి" బదులు "తెలంగాణ రాష్ట్ర సేన"గా నామకరణం చేయడం వ్యూహాత్మకంగా భావిస్తున్నారు. ఇక షాద్‌నగర్‌లో బడా నాయకులు కొందరు ఈ పార్టీలో చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నారనే వార్తలు వెలువడుతున్నాయి. ఇది నిజమైతే, బీఆర్ఎస్‌కు ఇది పెద్ద సవాలుగా మారే అవకాశముంది. మొత్తంగా, కవిత ప్రారంభించిన టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీస్తుందా? బీఆర్ఎస్‌పై ప్రభావం ఎంతవరకు ఉంటుందన్నది రాబోయే రోజుల్లో స్పష్టమయ్యే అంశంగా మారింది.

# ప్రపంచ కార్మికులారా ఏకంకండి

**- కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి**

**ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మల్లపూర్‌లో ఘనంగా 140వ మేడే ఉత్సవం**

**టి. సత్య ప్రసాద్, సీపీఐ ఉప్పల్ మండల కార్యదర్శి**



నాచారం (వాయిస్ టుడే ) : మే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా దేశంలోని సమస్త కార్మికులు, కూలీలు, ఉద్యోగులు, అసంఘటిత రంగ కార్మికులు మరియు నిరుద్యోగ యువత కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు పోరాటం చేయాలని ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఘనంగా 140వ మేడేను మల్లాపూర్ జనప్రియ రహదారిపై ఉన్న ఏఐటీయూసీ అనుబంధ భాగ్యనగర్ గూడ్స్ అసోసియేషన్ పక్షాన కార్మిక జెండాను సత్య ప్రసాద్ ఎగురవేశారు. ఈ సందర్భంగా సీపీఐ ఉప్పల్ మండల కార్యదర్శి టి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ మే డే (అంతర్జాతీయ కార్మిక దినోత్సవం) ఆవిర్భావం కార్మికుల హక్కుల కోసం జరిగిన గొప్ప పోరాటాల ఫలితమన్నారు . 19వ శతాబ్దంలో అమెరికాలో కార్మికులు రోజుకు 12--16 గంటలు పని చేయాల్సి వచ్చేదని . దీనికి వ్యతిరేకంగా 8 గంటల పని విధానం కోసం భారీ ఉద్యమాలు ప్రారంభమయ్యాయని, 1886 మే 1న, అమెరికాలోని చికాగో నగరంలో వేలాది కార్మికులు సమ్మెకు దిగారు. ఈ ఉద్యమం సమయంలో జరిగిన హేమార్కెట్ ఘటన లో పోలీసులు కాల్పులు జరపడంతో పలువురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన ప్రపంచ కార్మిక ఉద్యమానికి చారిత్రక మలుపు ఇచ్చిందన్నారు . ఆ తర్వాత 1889లో అంతర్జాతీయ కార్మిక సంఘాల సమావేశంలో, మే 1ను ప్రతి సంవత్సరం అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా పాటించాలని నిర్ణయించారన్నారు. మే డే అనేది కార్మిక వర్గం సాధించిన హక్కుల, త్యాగాల, పోరాటాల చరిత్రను గుర్తుచేసే రోజు అని అన్నారు . 8 గంటల పని విధానం, కనీస వేతనం, కార్మిక హక్కులు ఇవన్నీ కార్మికుల దీర్ఘకాల పోరాటాల ఫలితాలన్నారు .

కానీ ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లు ఈ హక్కులన్నింటినీ బలహీనపరిచే విధంగా ఉన్నాయని విమర్శించారు . లేబర్ కోడ్ల ప్రభావం కార్మికులకు తీవ్రమైన ముప్పు అని, ఈ కోడ్లు అమలులోకి వస్తే కార్మికుల ఉద్యోగ భద్రత దెబ్బతింటుందని, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ విధానాలు విస్తరిస్తాయన్నారు. కార్మిక సంఘాల హక్కులు, సమ్మె హక్కులు పరిమితం అవుతాయని, పని గంటలు పెరిగే అవకాశం ఉందని, 8 గంటల పని విధానం బలహీనమవుతుందని, కనీస వేతనాల అమలు సరైన విధంగా జరగదని, అసంఘటిత రంగ కార్మికులకు రక్షణ తగ్గుతుందని, ఇవి అన్నీ కలిసి కార్మికులను మళ్లీ అసురక్షిత పరిస్థితుల్లోకి నెట్టే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కె. ధర్మేంద్ర, ఏఐటీయూసీ అనుబంధ మల్లాపూర్ భాగ్యనగర్ గూడ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మొయిన్, ఉపాధ్యక్షుడు డేవిడ్, కార్యవర్గ సభ్యులు శ్రీశైలం,రాంచందర్, దయానంద్, జహంగీర్, సతీష్, నర్సింహ, శ్రీను, గోపి, అనీఫ్, నాని, ఏఐవైఎఫ్ నాయకుడు విజయ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మేడే స్ఫూర్తితో నూతన పారిశ్రామిక విధానం ద్వారా ఉత్పత్తి, సేవా రంగాలను బలోపేతం చేసే ఏకైక నాయకులు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్

**కార్మిక సంఘం నేత, బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్**

కుత్బుల్లాపూర్ మే 1(వాయిస్ టుడే ):అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని వసుధా ఫార్మా యూనిట్ -1లో నిర్వహించిన కార్మిక దినోత్సవ వేడుకలకు కార్మిక నాయకులు, బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై బిఆర్టియు కార్మిక విభాగం జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మేడే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను తగ్గించడంతో పాటు రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికై నూతన పారిశ్రామిక విధానం ద్వారా పెట్టుబడిదారులను ఆకర్షించి ఎన్నో పరిశ్రమలను ఏర్పాటు అయ్యే విధంగా కృషి చేసిన కార్మిక పక్ష నేత, టిఆర్ఎస్ అధినేత, పెద్దలు కేసీఆర్ అన్నారు. అదేవిధంగా కార్మిక సంఘం నేతగా కార్మికుల న్యాయమైన డిమాండ్లను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి ఎన్నో డిమాండ్లను సాధించుకున్నామని, రానున్న రోజుల్లో కూడా కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వసుధ ఫార్మా యూనిట్ -1 కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్, జాయింట్ సెక్రటరీ మోహన్ కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ప్రవీణ్, ట్రెజరర్ సత్యనారాయణ రాజు, మాజీ కార్పొరేటర్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సూరారం డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్దిక్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, ఏవి శేషా చారి తదితరులు పాల్గొన్నారు.



## గ్లాండ్ ఫార్మా కంపెనీలో జరిగిన మేడే వేడుకలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు కార్మిక సంఘం అధ్యక్షులు కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మే 1( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్లో (డి. పోచంపల్లి) ఉన్నటువంటి గ్లాండ్ ఫార్మా కంపెనీలో ఈరోజు జరిగిన మే డే కార్యక్రమంలో లిముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు కార్మిక సంఘం అధ్యక్షులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశ అభివృద్ధి, మన రాష్ట్ర పురోగతి --- ఇవన్నీ కూలీల చెమటతో, కార్మికుల కష్టం తోనే సాధ్యమయ్యాయి. ఉదయం నుండి సాయంత్రం వరకు కష్టపడే ప్రతి కార్మికుడి వెనుక ఒక కుటుంబం, ఒక ఆశ, ఒక భవిష్యత్తు ఉంటుంది. వారి కష్టం లేకుండా మన జీవితం ఉంచలేమని,అయితే ఇంకా చాలామంది కార్మికులు సరైన వేతనం, భద్రత, మరియు గౌరవం కోసం పోరాడుతున్నారు. ఇది మనందరి బాధ్యత అని తెలియజేశారు. అదేవిధంగా స్థానిక గ్రాండ్ ఫార్మ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్న వారు కంపెనీ యజమాన్యంతో మాట్లాడి వారి వేతన సవరణతో పాటు వారికి రావలసింది బకాయిలు చెల్లించాలని వారి న్యాయమైన డిమాండ్లను సైతం పరిష్కరించాలని కంపెనీ యాజమాన్యానికి తెలియజేస్తానని కార్మికులకు హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో గ్లాండ్ ఫార్మా కంపెనీ కార్మికుల సంఘం ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ రమాదేవి, కృష్ణారెడ్డి మరియు కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆల్లాపూర్‌లో మే డే సంబరాలు

**పారిశుద్ధ్య కార్మికులతోనే పట్టణాలు పరిశుభ్రం**



అల్లాపూర్, 01 మే (వాయిస్ టుడే ): పారిశుద్ధ్య కార్మికుల వల్లనే పట్టణాలు పరిశుభ్రంగా ఉంటాయని, వారు లేకపోతే పట్టణవాసుల పరిస్థితి దయనీయంగా మారుతుందని కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ అన్నారు. శుక్రవారం కార్మికుల దినోత్సవం (మే డే) సందర్భంగా అల్లాపూర్ డివిజన్ 255 శివాజీ నగర్‌లో యువ కాంగ్రెస్ నాయకుడు ఏ. లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికుల జెండాను ఆవిష్కరించారు. అనంతరం 100 మంది పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలను పంపిణీ చేసి, వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అలాగే అమౌంట్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో దాదాపు 500 మంది స్థానికులు వైద్య పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు పొందారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. తమ నాయకులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అవసరాలను తీర్చేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. మే డే సందర్భంగా లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో కార్మికుల కోసం ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు.



## కుషాయిగూడలో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**ముఖ్య అతిథిగా హాజరైన పరమేశ్వర్ రెడ్డి**

నాగారం, మే 1:-(వాయిస్ టుడే): కుషాయిగూడ బస్టాండ్ సెంటర్ లో 54 అడుగుల విగ్రహం శ్రీ హనుమాన్ దేవాలయం విగ్రహ ప్రతిష్ట మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఆలయ కమిటీ ప్రతినిధులతో ప్రత్యేక పూజలు చేశారు ఉప్పల్ నియోజకవర్గం ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ కార్పరేటర్ ధనపాల్ రెడ్డి, కాసుల పోచయ్య గౌడ్ గారు, మేడ్చల్ మల్కాజిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్, అంజి రెడ్డి, కాప్రా సాయి గౌడ్ నీరజ రెడ్డి, వర లక్ష్మి, అజీజ్, ప్రకాష్ రెడ్డి, క్రాంతి కుమార్, రఘు, సతీష్ గౌడ్, టిల్లు ముదిరాజ్, శ్యామ్, చరణ్, రాకేష్, శ్రీహరి, నవీన్ , శివ, మనోజ్ పాల్గొన్నారు.



## ఉప్పల్ డిపోలో ఘనంగా మేడే వేడుకలు

**కార్మిక హక్కుల పరిరక్షణకు ఐక్యత అవసరం: పుట్ట లక్ష్మణ్**

మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, మే 01 : అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఉప్పల్ డిపో వద్ద ఘనంగా జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ, కార్మికుల హక్కుల సాధనలో ఐక్యతే ప్రధాన బలం అని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కార్మికులు సంఘటితంగా పోరాడితేనే తమ హక్కులను కాపాడుకోగలరని ఆయన పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, వేతనాలు, ఉద్యోగ భద్రత, పని పరిస్థితుల మెరుగుదల వంటి అంశాలను ప్రస్తావించారు.ప్రభుత్వం కార్మికులకు అనుకూలంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్మికులు, యూనియన్ సభ్యులు పాల్గొని కార్మిక ఐక్యతను చాటిచెప్పారు.అనంతరం కార్మిక నాయకులు కార్మిక ఉద్యమ చరిత్ర, మేడే ప్రాముఖ్యతపై మాట్లాడారు.



## దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

**భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా సహకరిస్తా**

**శ్రీ బాలాజీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న తోటకూర వజ్రేష్ యాదవ్.**

ఘట్కేసర్, వాయిస్ టుడే న్యూస్, మే 01 : మల్కాజ్గిరి కార్పొరేషన్ పరిధిలోని ఘట్కేసర్ సర్కిల్, పోచారం డివిజన్ వెంకటాపురంలో ఉన్న శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కమిటీ ఆహ్వానం మేరకు నిర్వహించిన బ్రహ్మోత్సవాల్లో మేడ్చల్-- మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులతో కలిసి దర్శనం పొందారు. దేవస్థానం అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే దిశగా తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, దేవస్థానం కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కార్మిక నాయకుడిగా స్వర్గీయ జి. వెంకటస్వామి (కాక) చేసిన సేవలు చిరస్మరణీయం

**మే డే వేడుకలు - నివాళులర్పించిన ప్రముఖులు**

కుత్బుల్లాపూర్ మే 1(వాయిస్ టుడే ): ఈ కార్యక్రమంలో అంబటి కృష్ణమూర్తి , గుంజ శ్రీనివాస్ , మరియు దయా దేగల సతీష్ బాబు కార్మికుల స్థితిగతులపై ప్రసంగిస్తూ ఈ క్రింది హామీలను ఇచ్చారు:?నిరంతర మద్దతు: కార్మికులకు ఎప్పుడు, ఏ విధమైన అవసరం వచ్చినా ఐ న్ టీ యూ సి నాయకులందరూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని స్పష్టం చేశారు.సమస్యల పరిష్కారం: కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని, వారి హక్కుల కోసం పోరాడుతామని భరోసా ఇచ్చారు. నిరంతర కార్యాచరణ: కార్మికులతో మమేకం అవ్వడానికి మరియు వారి బాగోగులను పర్యవేక్షించడానికి ప్రతినెల ప్రత్యేక కార్యక్రమాలు (మంత్లీ ప్రోగ్రామ్స్ ) నిర్వహిస్తామని ప్రకటించారు.



## అంతర్జాతీయ కార్మికుల దినోత్సవ వేడుకలలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్

కుత్బుల్లాపూర్ మే 1(వాయిస్ టుడే ): అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం మే 1 పురస్కరించుకొని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట చివరి బస్ స్టాప్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కొలుకుల జగన్ గారు ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల ప్రాణ త్యాగాల వలన ఏర్పడిన కార్మికుల హక్కుల చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయమైన కార్మికుల హక్కుల కోసం ప్రశ్నించాల్సిన అవసరం ప్రతి కార్మికులపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలుకుల జైహింద్. పాపయ్య గౌడ్. మల్లారెడ్డి. హనుమంతు. పాపిరెడ్డి. యాదగిరి. సిహెచ్ దాసు. బ్రహ్మానందం చారి. మనోజ్. ఎర్ర సైదులు. నరసింహారెడ్డి. బసవేశ్వర్.వెంకటేష్. శంకర్ పాల్గొన్నారు.

వాయిస్
హైదరాబాద్
శనివారం 2 మే 2026

## అనుమతులు లేకుండా అక్రమ బోర్ వేస్తే కఠిన చెర్యలు: కాప్రా రెవిన్యూ అధికారులు



నాగారం, మే 1:-(వాయిస్ టుడే) : కాప్రా ప్రాంత ఈశ్వరిపూరి కాలనీలో శుక్రవారం అనుమతులు లేకుండా అక్రమంగా బోర్ వేస్తున్న విషయం హైడ్రా ద్వారా తెలుసుకున్న కాప్రా రెవిన్యూ అధికారిలు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే కాప్రా తాసీల్దార్ బైరెడ్డి స్పందిస్తూ తమ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. ఆర్.ఐ స్వర్ణ లతరెడ్డి, జి.పి.ఓ సురేష్ స్పందిస్తూ స్పాట్ కు చేరుకొని బోర్ వెహికల్ ను సీజ్ చేస్తూ కార్యాలయానికి తరలించారు. అలాగే అనుమతులు లేకుండా అక్రమ బోర్లు ఎవరు వేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## వైభవంగా చీర్యాల పెద్దమ్మ తల్లి విగ్ర ప్రతిష్ట



నాగారం, మే 1:-(వాయిస్ టుడే): శ్రీ శ్రీ శ్రీ చీర్యాల పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ గజతంభము ఘనంగా శుక్రవారం ప్రతిష్ట చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ తుంగ ధర్మేందర్, గ్రామ పెద్దలు, యువత, గ్రామ మహిళలు పాల్గొన్నారు. ఆ తల్లి దీవెనలు ఎల్లప్పుడూ గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.

## ప్రభుత్వ సలహాదారునిగా హనుమంతరావును నియమించిన సీఎంకు శుభాకాంక్షలు

### మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం వ్యవస్థాపక ట్రస్టీల కుటుంబ సభ్యులు



హైదరాబాద్ : మే 01; (వాయిస్ టూ డే) తెలంగాణ ప్రభుత్వ ప్రభుత్వ సలహాదారుగా (బీసీ సంక్షేమం శాఖ) నియమితులైన సీనియర్ కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు కి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. బీసీ వర్గానికి చెందిన వి. హనుమంతరావుని ప్రభుత్వ సలదారునిగా నియమించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాచిగూడ మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం వ్యవస్థాపక ట్రస్టీల కుటుంబ సభ్యులు దడువై రాఘవేందర్,దడువై రాధాకృష్ణ, ఆకుల పాండురంగారావు, మంద సూర్యప్ర కాష్, ఏనుగుల మాణిక్ ప్రభు, మోర సంపత్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు అంబర్పేట్ లోని విహెచ్ నివాసంలో ఆయనను కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బీసీ వర్గాల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషికి, వారి అనుభవానికి ఈ పదవి దక్కడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. హనుమంతరావు నియామకంతో బీసీ సంక్షేమ శాఖ మరింత పురోభివృద్ధిని సాధిస్తుందని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలను కాంగ్రెస్ అధిష్టాన వర్గం గుర్తించి పదవి ఇవ్వడం పట్ల కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



## మెడ్చల్‌లో కాంగ్రెస్ సమావేశం

### పార్టీ బలోపేతం, ప్రజలకు చేరువపై నేతల చర్చలు

కుత్బుల్లాపూర్ మే 1(వాయిస్ టుడే ) కొత్తగా టీపీసీసీ ప్రోటోకాల్ కమిటీ వైస్ చైర్మన్‌గా నియమితులైన బొంగునూరి కిషోర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలవతో సత్కరించిన మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సెక్రెటరీ బి రంగారావు ఈ సందర్భంగా రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు,పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు,ప్రజలకు చేరువయ్యే కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్సార్ నాయక్ నగర్ మాజీ ప్రెసిడెంట్ వై రాజా గోపాల్ రెడ్డి ఎస్ఆర్ నాయక్ మాజీ ప్రెసిడెంట్ ప్రసాద్ మురళి రెడ్డి ప్రభాకర్ మహేందర్ రెడ్డి రాజా రెడ్డి పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో రామాయణ మహా యజ్ఞం వైభవం

### - మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి; మే 1(వాయిస్ టుడే): కూకట్‌పల్లి ప్రాంతంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో శ్రీ హనుమాన్, గరుడ మూర్తుల విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా నిర్వహిస్తున్న పాంచాహ్నిక అష్టకుండాత్మక శ్రీ రామాయణ మహా యజ్ఞ మహోత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య అద్భుతంగా కొనసాగుతున్నాయి. ఆలయం అంతటా పుష్పాలంకరణలు, వైదిక మంత్రోచ్చారణల నడుమ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని, భక్తులను మంత్ర ముగ్ధులను చేస్తోంది. ఈ మహాయజ్ఞ మహోత్సవాలకు కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆహ్వానం మేరకు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. వారికి కూకట్‌పల్లి బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి, శాలువాలతో సన్మానించారు. అనంతరం ఈటెల రాజేందర్ స్వామివారి దివ్య దర్శనం చేసుకొని, ప్రతిష్ఠాపనకు సిద్ధంగా ఉన్న శ్రీ గరుడ మరియు శ్రీ హనుమాన్ విగ్రహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "శ్రీ రామాయణ మహా యజ్ఞాలు సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే గొప్ప సాధనాలు. ఇవి భక్తి, సంస్కృతి, సంప్రదాయాలను తరతరాలకు అందించే మహత్తర వేదికలు" అని అన్నారు. హిందూ సంస్కృతి పరిరక్షణలో ఇటువంటి మహోత్సవాల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ కార్పొరేటర్లు, బీజేపీ నాయకులు, స్థానిక ప్రముఖులు, రామభక్తులు, ఆలయ కమిటీ సభ్యులు భారీగా పాల్గొని మహాయజ్ఞాన్ని విజయవంతం చేశారు.




## డాక్టర్ చిలుకు స్వామికి శ్రమశక్తి అవార్డు

లకిడికపూల్ : మే 1 ( వాయిస్ టుడే ) : మే డే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం శ్రమశక్తి అవార్డులలో భాగంగా సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ కోఆపరేటివ్ సోసైటీ అధ్యక్షునిగా సేవలు అందజేస్తున్న చిలుకు స్వామి కి రాష్ట్ర ప్రభుత్వం అవార్డు ప్రధానం చేసింది. హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఈ అవార్డును అందజేశారు. ఆలేరు మండలం షారాజిపేట గ్రామ నివాసి అయిన స్వామి ఒకవైపు రైల్వే ఉద్యోగిగా పనిచేస్తూనే గ్రామంలో ఎయిడ్స్ పట్ల అవగాహన రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ గ్రామ యువకులను చైతన్య పరుస్తున్నారు. వీరిసేవలను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వ కార్మిక శాఖ మేడే సందర్భంగా శ్రమశక్తి అవార్డుకును అందజేశారు. చిలుక స్వామికి ఈ గౌరవము లభించడం పట్ల పలువురు రైల్వే ఉద్యోగులు, సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్యవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.



## యస్.యస్.సి ఫలితాల్లో విజయ దుందుభి మోగించిన రామంతాపూర్ శ్రీచైతన్య విద్యార్థులు

### ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన ఏ.జి.యం. నూర్ మహమ్మద్ అలి

హైదరాబాద్ : మే 01;( వాయిస్ టూ డే): పదవ తరగతి ఫలితాల్లో రామంతాపూర్ శ్రీచైతన్య విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ఘన విజయం సాధించారు. ఈ బ్రాంచ్ కు చెందిన విద్యార్థి సంహిత 600 లో 587 మార్కులు సాధించి ప్రథమ స్థానాన్ని దక్కించుకోగా, ఉమాసాత్విక 600 లో 586 మార్కులు, రితిక 600 లో 584 మార్కులు, సమావిత 600 లో 581 మార్కులు సాధించి పాఠశాల ప్రతిష్టను మరింత పెంచారని, పాఠశాల విద్యార్థుల్లో 550 మార్కులకు పైగా 35 మంది, 500 మార్కులకు పైగా 88 మంది విద్యార్థులు సాధించడం గొప్ప విశేషమని, విద్యార్థులు అనూషిత దీక్షతో, పట్టుదలతో, క్రమశిక్షణతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు బోధన మరియు నిరంతర కృషి, తల్లిదండ్రుల సహకారం తో వల్లే విజయం సాధ్యమైందని జీన్ ఏ.జి.యం. నూర్ మహమ్మద్ అలీ అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని తమ హర్షాన్ని వ్యక్త పరుస్తూ విజయం సాధించిన విద్యార్థులను సన్మానించారు. ఇట్టి కార్యక్రమానికి జోన్ ఆర్.ఐ. వెంకటేశ్, జోన్ ఎగ్జిక్యూటివ్ డీన్' పుల్లారావు, జోన్ కో-ఆర్డినేటర్ రాజేంద్రప్రసాద్, పాఠశాల వైస్ ప్రిన్సపల్ శ్రీ కీర్తి కోన , డీన్ నాగరాజు, ఇంచార్జులు -(ఐ.పి.యల్; సి-బ్యాచ్) వెంకటేశ్ గుప్త , అరుణ్ కుమార్ మరియు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి



నాగారం, మే 1 (వాయిస్ టుడే): కుషాయిగూడలో 54 అడుగుల కార్యసిద్ధి అభయాంజనేయ స్వామి ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ ప్రతిష్ఠ కార్యక్రమంలో మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, స్థానిక శాసనసభ్యులు బండారి లక్ష్మ రెడ్డితో కలిసి పాల్గోని ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ మాజీ వార్డ్ సభ్యులు సాయినాథ్ గౌడ్. బిఆర్ఎస్ కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య




యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట పట్టణంలోని విజయాలక్ష్మి గార్డెన్స్‌లో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన ఫీల్డ్ అసిస్టెంట్ల ఆత్మీయ సమ్మేళనంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో ఫీల్డ్ అసిస్టెంట్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించడంలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఒక శక్తివంతమైన సాధనమని తెలిపారు. ఈ పథకం ద్వారా గ్రామాల్లో మౌలిక వసతులు అభివృద్ధి చెందడంతో పాటు, పేద ప్రజలకు ఆర్థిక భద్రత లభిస్తోందన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రభుత్వ విధానాలను ప్రజలకు చేరవేసే వారధులుగా పనిచేస్తూ, పారదర్శకంగా మరియు నిబద్ధతతో తమ బాధ్యతలను నిర్వర్తించాలని ఆయన సూచించారు.క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే, ఫీల్డ్ అసిస్టెంట్ల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామీణ అభివృద్ధి లక్ష్యాల సాధనలో అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## యాదాద్రిలో గిరి ప్రదక్షిణ



యాదగిరిగుట్ట: యాదాద్రిలో ఘనంగా గిరిప్రదక్షిణ సంబరాలు జరుపుకున్నారు. కొండ కింద సింహ ద్వారం వద్ద స్వామివారి పాదాలు ప్రతిష్టించడం జరిగింది. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆలయ ఈవో శంకర్ రావు ముఖ్య అతిథులుగా స్వామి వారి పాదాలకు అభిషేకించి ఆలయ పూజారులు వేదమంత్రాలతో పూజలు చేసి గిరి ప్రదర్శనలో పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి భజనలతో కోలాటాలతో అంగ రంగ వైభవంగా గిరిప్రదక్షిణ నిర్వహించారు.. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గిరిప్రదక్షిణ లో పాల్గొని స్వామివారి నృసింహ జయంతి మహోత్సవాలు వైభవంగా జరుపుకున్నారు.. భక్తులు వారికి కృపకు పాత్రలు అయ్యారు.

# షహీద్ నందరాజ్ గౌడ్ 67వ జయంతి వేడుకలు

### నందరాజ్ గౌడ్ స్థూపం వద్ద నివాళులు అర్పిస్తున్న కుటుంబ సభ్యులు, బీజేపీ నాయకులు



హైదరాబాద్; మే 01c తిలక్ నగర్ మాజీ కార్పొరేటర్, ఐఎస్ఐ ఉగ్రవాదుల చేతిలో మృతి చెందిన దివంగత షహీద్ నందరాజ్ గౌడ్ 67వ జయంతి వేడుకలు శుక్రవారం బాగ్ అంబర్పేటలో గల ఆయన స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎన్.గౌతంరావు ముఖ్య అతిథిగా హాజరై స్థూపం వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు లలితా నందరాజ్ గౌడ్, రోహిత్ నందరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు ఎండ నుండి రక్షించుకునేందుకు ఛత్రీలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గౌతమ్ రావు మాట్లాడుతూ ప్రతినిత్యం పారిశుద్ధ కార్మికుల కష్టాన్ని ఫలితమే మన రోడ్లు శుభ్రంగా ఉంటున్నాయని అదే విధంగా నరేంద్ర మోడీ పిలుపుమేరకు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కృష్ణ గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి, ఇ ఎస్ ధనంజయ , డాక్టర్ హరిచరణ్, డాక్టర్ పాండురంగయ్య ,, సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడలి అజయ్ కుమార్ , ఓబీసీ మోర్చా నాయకులు అర్చిని రమేష్ , డివిజన్ అధ్యక్షులు నాగరాజ్ చారి , మహిళా మోర్చా అధ్యక్షురాలు కనక లక్ష్మీ , వరలక్ష్మి ,కవిత తదితరులు పాల్గొన్నారు.

# "సమర్థ్" శిక్షణా శిబిరాన్ని సందర్శించిన మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్






**- సేవాదళ్ బలోపేతానికి పిలుపు**

**సేవాదళ్ కాంగ్రెస్‌కు వెన్నెముక**

**-సిద్ధాంత నిబద్ధతతో పనిచేయాలని సూచన**

హైదరాబాద్ ( వాయిస్ టుడే) : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ నాయకత్వంలో నిర్వహిస్తున్న "సమర్థ్" శిక్షణా శిబిరాన్ని మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ సందర్శించి, సేవాదళ్ నాయకులు మరియు కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మధు యాష్కీ గౌడ్ మాట్లాడుతూ, సేవాదళ్ అనేది కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక లాంటి సంస్థ అని అన్నారు. పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లడంలో, ప్రజల్లో విశ్వాసం పెంపొందించడంలో, ప్రజా సమస్యలను గుర్తించి పార్టీ మరియు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో సేవాదళ్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. సేవాదళ్ కార్యకర్తలు కేవలం రాజకీయ కార్యకర్తలు కాదని, వారు దేశసేవ, ప్రజాసేవ, క్రమశిక్షణ, త్యాగం, నిబద్ధత, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం పనిచేసే నిజమైన కాంగ్రెస్ సైనికులని ఆయన పేర్కొన్నారు. పార్టీకి కష్టకాలంలో అండగా నిలిచేది సేవాదళ్ శ్రేణులేనని ప్రశంసించారు. ఈ సందర్భంగా మిద్దెల జితేందర్ గారి కృషిని ప్రత్యేకంగా అభినందించిన మధు యాష్కీ గౌడ్, తెలంగాణలో సేవాదళ్‌ను రాష్ట్ర స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు బలోపేతం చేయడానికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. సేవాదళ్ పట్ల ఆయన నిబద్ధత, క్రమశిక్షణ, సంస్థాగత దృష్టి కాంగ్రెస్ పార్టీకి ఎంతో విలువైనదని పేర్కొన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో సిద్ధాంత నిబద్ధత కలిగిన కార్యకర్తల అవసరం ఎక్కువగా ఉందని, ప్రజల కోసం పోరాడే వారు, రాజ్యాంగ విలువలను కాపాడే వారు సేవాదళ్‌లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మిద్దెల జితేందర్ మాట్లాడుతూ, తెలంగాణలో సేవాదళ్‌ను బూత్ స్థాయి వరకు బలపరచడానికి తాను కట్టుబడి ఉన్నానని తెలిపారు. సేవాదళ్‌ను ప్రజల మధ్య పనిచేసే, ప్రజా సమస్యలపై స్పందించే బలమైన సంస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని అన్నారు. "సమర్థ్" శిక్షణా శిబిరం ద్వారా నాయకుల్లో సిద్ధాంత స్పష్టత, క్రమశిక్షణ, నాయకత్వ నైపుణ్యం, బూత్ స్థాయి అవగాహన, ప్రజా కమ్యూనికేషన్, రాజ్యాంగ విలువలపై చైతన్యం పెంపొందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా, నియోజకవర్గ, మండల అధ్యక్షులు, సేవాదళ్ వాలంటీర్లు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శంషాబాద్ ఓఆర్ఆర్ రోడ్డు ప్రమాదం

### ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు మృతి

### -- ఎంపీ వద్దిరాజు దిగ్భ్రాంతి



హైదరాబాద్ సమీపంలోని శంషాబాద్ ఓఆర్ఆర్ వద్ద శుక్రవారం సాయంత్రం చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు మృతి చెందడం పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సిరిసిల్లకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు బొల్లి రాంమోహన్ సోదరుడు రాజు కుటుంబ సభ్యులు ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం హృదయాన్ని కలిచివేసిందని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటన అత్యంత దురదృష్టకరమని, బాధాకరమని తెలిపారు. మృతి చెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించిన ఎంపీ వద్దిరాజు, బాధిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ప్రభుత్వ సలహాదారుగా నియామకంపై హనుమంతరావును సత్కరించిన గాలి అనిల్ కుమార్



హైదరాబాద్ ( వాయిస్ టుడే) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమితులైన వి . హనుమంత రావు ను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు గాలి అనిల్ కుమార్ కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ, హనుమంతరావు గారి అనుభవం తెలంగాణ రాష్ట్ర ప్రగతికి దిశానిర్దేశం అవుతుందని తెలిపారు. బీసీలకు తగిన న్యాయం జరిగేలా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మున్నూరు కాపు వర్గానికి చెందిన హనుమంతరావు గారు ప్రభుత్వ సలహాదారుగా బాధ్యతలు స్వీకరించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## కలం కార్మికులే సమాజానికి దిక్సూచి

### ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్

ఖమ్మం, మే 1 (వాయిస్ టుడే): సమాజానికి కళ్లూ చెవుల్లా నిలిచే జర్నలిస్టులు పనిగంటలకతీతంగా ప్రజాహితానికి అంకితమై సేవలందిస్తున్నారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్- బీ - 2843) రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ పేర్కొన్నారు. మే డే దినోత్సవం సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖదీర్ అధ్యక్షతన నిర్వహించిన వేడుకలు గౌరవప్రదంగా, ఉత్సాహభరితంగా సాగాయి. ముందుగా జర్నలిస్టు అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి, వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర నాయకులు రాజశేఖర్ మాట్లాడుతూ.. జర్నలిజం అనేది కేవలం ఒక వృత్తి మాత్రమే కాదు, అది ఒక బాధ్యత, ఒక త్యాగం, ఒక నిరంతర యజ్ఞమని పేర్కొన్నారు. సాధారణ కార్మికులకు ఎనిమిది గంటల పని పరిమితి ఉన్నప్పటికీ, జర్నలిస్టులకు మాత్రం సమయం అనే పరిమితి ఉండదన్నారు. అర్ధరాత్రి అపరాత్రి అనే తేడా లేకుండా, ఆసుపత్రిలో బాధిత కుటుంబంతో ఉన్నా, సంఘటన స్థలంలో ఉన్నా.. ప్రజల కోసం ఎప్పుడైనా సిద్ధంగా ఉండాల్సిన వృత్తి జర్నలిజమని స్పష్టం చేశారు. కలం కార్మికులు సమాజానికి దిశానిర్దేశం చేసే శక్తిగా నిలుస్తారని, వారి కృషి లేకపోతే ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరుకోవడంలో ఆలస్యం జరుగుతుందని తెలిపారు. నిజాలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర అపారమని, వారి అంకితభావం సమాజ అభివృద్ధికి పునాది అని కొనియాడారు. అయితే, ఇంతటి సేవలందిస్తున్న జర్నలిస్టులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తగిన జీతాలు లేకపోవడం, అక్రిడిటేషన్ కార్డుల ఆలస్యం, ఇండ్ల స్థలాల లేమి, హెల్త్ కార్డుల అవసరం, పిల్లలకు ఉచిత విద్య, వృద్ధాప్యంలో భద్రత కోసం పెన్షన్లు ఇలాంటి కీలక అంశాలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మే డే సందర్భంగా జర్నలిస్టులు ఐక్యంగా ముందుకు సాగితేనే తమ హక్కులను సాధించగలరని, ఐక్యతే వారి అసలైన బలం అని పిలుపునిచ్చారు. కలం శక్తి ఒకటైతే సమాజాన్ని మారుస్తుందనే విశ్వాసంతో అందరూ ఒకే వేదికపై నిలబడాలని సూచించారు. కలం కార్మికుల ఐక్యతే వారి బలం, వారి సేవే సమాజానికి వెలుగని అన్నారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సీపీఆర్ఓ మధుసూదన్ ... జర్నలిస్టుగా ఖమ్మం జిల్లాలో అనేక సేవలందించారని, వారి అకాల మరణం జర్నలిస్టు లోకాన్ని కలచివేచిందని, మధుసూదన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మధుసూదన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దగ్గుపాటి మాధవరావు, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు మధుశ్రీ, అర్షద్, జిల్లా నాయకులు షేక్ జానీ పాషా, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, టిబివిజిఏ అధ్యక్షులు ఫయాజ్, సెక్రటరీ గణేష్, కొమిరె నాగేశ్వరరావు, కె. కిరణ్, గోపీ, కొరకొప్పుల రాంబాబు, షకీల్, గోపాలకృష్ణ, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి

### మాజీ మంత్రి పువ్వాడ

ఖమ్మం, మే 1 ( వాయిస్ టుడే ): ఎంతో కష్టపడి అన్ని దేశాలలో లక్షలాదిగా కార్మికులు ఉద్యమాలు చేసి సాధించుకున్నది మేడే అని తెలిపారు. అనేక రంగాల్లో కార్మికులు తన చమటను చిందించి పని చేస్తున్నారని దేశం,రాష్ట్ర, మానవ ప్రగతికి కార్మికులు ఎంత ముఖ్యమని కార్మికులు పనిచేయటం ఆపేస్తే మొత్తం ప్రపంచం స్తంభిస్తుందని అన్నారు. కార్మికుల త్యాగాలు, వాళ్ళ కష్టాన్ని యావత్ సమాజం గుర్తించాల్సిన అవసరం ఉంది..బీఆర్ఎస్ హయాంలో కెసిఆర్ పదేళ్ల పాలనలో కార్మికులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు కు శ్రీకారం చుట్టారు.కార్మికుల వెల్ఫేర్ బోర్డు ద్వారా అనేక విధాలుగా ఆదుకున్నాం.. కార్మికుడు పొరపాటున చనిపోతే, గాయపడితే పిల్లల చదువు, పెళ్లిళ్లకి ఆ వెల్ఫేర్ బోర్డు ద్వారా సహాయం అందించాం.. కాంగ్రెస్ ప్రభుత్వంలో శ్రామికులు,కష్టజీవుల కష్టాలను పట్టించుకునే నాథుడే కరువయ్యాడు పేదవాళ్ల గురించి పట్టించుకునే ప్రభుత్వం కాదు అని ఏద్దేవా చేశారు. కార్మికుల పక్షాన నిలవాల్సిన అవసరం ఉంది కార్మికుల పక్షాన అండగా ఉండేందుకు బీఆర్టియు సిద్ధంగా ఉండాలి. బీఆర్టియు పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమాలు నిర్వహించాలి కార్మికులకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా ఉంటుంది అని హామీ ఇచ్చారు.





## కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబాటు: బండి రమేష్

కూకట్ పల్లి; మే 1(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కార్మికుల హక్కుల ప్రాధాన్యతను స్పష్టం చేస్తూ, మే డే ప్రాముఖ్యతను వివరించారు. శుక్రవారం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో స్థానిక నాయకులతో కలిసి ఆయన ఐఎన్టీయూసీ జెండాను ఆవిష్కరించారు. ముందుగా పార్టీ నాయకుడు లక్ష్మణ్ గౌడ్ ఆహ్వానం మేరకు ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించి, కార్మికులకు వైద్య సేవలు అందించారు. ఈ హెల్త్ క్యాంపులో అధిక సంఖ్యలో కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే సుమారు 100 మంది జిహెచ్ఎంసి కార్మికులకు పండ్లు, చీరలను బండి రమేష్ స్వయంగా అందజేసి వారి పట్ల ఆదరణను చాటుకున్నారు.

తరువాత మూసాపేటలో ఐఎన్టీయూసీ నాయకుడు కర్క నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న రమేష్, పార్టీ పథకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "కార్మికుల హక్కులను చట్టబద్ధంగా అమలు చేసిన పార్టీ కాంగ్రెస్ మాత్రమే. కార్మికులకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. అలాగే మే డే పండుగ మొదట అమెరికాలో ప్రారంభమైనప్పటికీ, నేడు ప్రపంచవ్యాప్తంగా జరుపుకోవడం ప్రతి కార్మికుడికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, గాలి బాలాజీ, నాగిరెడ్డి, పుష్ప రెడ్డి, గంధం రాజు, దినేష్ కుమార్, రంగమోహన్, రాఘవేందర్, సతీష్, నరసింహ, మస్తాన్ రెడ్డి, కనకయ్య, సుంకన్న, మొఇజ్, వేణు, భారతి, రేష్మ, అమర్ హాస్పిటల్స్ వైద్యులు, సిబ్బంది, జిహెచ్ఎంసి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రమజీవుల పండుగ మే డే కార్మికులకు జనసేన నాయకుల సత్కారం

### జనసేన పార్టీ సైబరాబాద్ కార్పొరేషన్ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

కూకట్ పల్లి; మే 1(వాయిస్ టుడే): మోతీనగర్‌లో ఈ-సేవ కార్యాలయం వద్ద వేడుకలు -- ముఖ్య అతిథిగా ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పాల్గొనడం విశేషం. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా శ్రమను నమ్ముకున్న సామాన్యుల పండుగను ఘనంగా నిర్వహిస్తూ జనసేన నాయకులు తమ ప్రత్యేకతను చాటుకున్నారు. మోతీనగర్‌లోని ఎస్బిఐ బిల్డింగ్ ఎదురుగా ఉన్న "ఈ-సేవ" కార్యాలయం వద్ద నిర్వహించిన ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమం జనసేన నాయకుడు దుట్టా రవీంద్రనాథ్ ఠాగూర్ ఆహ్వానం మేరకు నిర్వహించబడగా, జనసేన పార్టీ సైబరాబాద్ కార్పొరేషన్ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన జిహెచ్ఎంసి కార్మికులను సత్కరించి, వారి సేవలకు కృతజ్ఞతగా చీరలు, పండ్లు పంపిణీ చేశారు. ప్రత్యేక అతిథులుగా పాల్గొన్న డ్రైవ్ సంస్థాపక ప్రధాన కార్యనిర్వాహకులు పర్చూరు వెంకటరావు, రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ వెంకట దాసు కార్మికులకు అరటి పండ్లు అందజేసి వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ "దేశ అభివృద్ధికి కార్మికుల పాత్ర అపారమైనది. శ్రమజీవుల కష్టానికి గౌరవం ఇవ్వడం మనందరి బాధ్యత. మే డే కేవలం ఒక పండుగ కాదు, కార్మికుల హక్కులు, గౌరవం, సమానత్వం కోసం సాగిన పోరాటానికి ప్రతీక. జనసేన పార్టీ ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన నిలుస్తుంది" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముఖ్యంగా కలిగినీడి ప్రసాద్, పోలెబోయిన శ్రీనివాస్, సుబ్బారావు, పడాల ప్రసాద్, శేషు కుమారి, సాయి ప్రియ, సాయి వాసవి, మండల కాళేశ్వరరావు, ఎనుముల రాంబాబు, చలమశెట్టి విశ్వేశ్వరరావు, పి. సైదులు, పి. కృష్ణ చౌదరి, కే సుదర్శన్ రెడ్డి, రావుల సీనయ్య చారి, కే రమణ చారి, పి. మోహన్ ముదిరాజ్, కే. మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్, హోంగార్డ్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం మే 1( వాయిస్ టుడే ): ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.

**ఉద్యోగ విరమణ పొందిన వారు..**

నాగేశ్వర్ రావు, ఖమ్మం., టి.వెంకటేశ్వర్ రావు, ట్రాఫిక్, ఖమ్మం., డి. వేణుగోపాల్ రెడ్డి, ఖమ్మం. శ్రీనివాసరావు, ఉమెన్ , .బ్రహ్మ చారి, కల్లూరు, సత్యనారాయణ, బంజర. యాసిన్ మియా, ఖానాపురం హవేలి, ఎస్.లోకమ్మ (హోంగార్డ్), మహబూబ్ సుభానీ (హోంగార్డ్), డి.వీరస్వామి (హోంగార్డ్), ఎం.బాబు (హోంగార్డ్) కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ ఐ లు కామరాజు, సురేష్, అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, హోంగార్డ్ కంపెనీ కామాండర్ ఈ వెంకటేశ్వర్లు, డి రమేష్ ,డి రవి , నాగరాజు, హోంగార్డ్ ఆఫీస్ నాగరాజు తదితర హోంగార్డ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

వాయిస్
హైదరాబాద్
శనివారం 2 మే 2026



## రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ పార్టీ

### మోసం చేసిన కాంగ్రెస్‌ను ఎండగట్టేందుకే భారీ రైతు సభ

### హాజరుకానున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కాజీపేట,వాయిస్ టుడే: రైతు వ్యతిరేక విధానాలతో కాంగ్రెస్ పార్టీ రైతుల నోట్లో మన్ను కొట్టే ప్రయత్నం చేస్తోందని వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ విమర్శించారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. మే 6న వరంగల్ నగరంలో నిర్వహించ బోయే భారీ రైతు సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ కాజీపేటలోని స్వగృహంలో వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని 65వ డివిజన్ ముఖ్య నాయకులతో అరూరి రమేష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతు డిక్లరేషన్ పేరిట ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రైతుల సమస్యలను పక్కనపెట్టి ప్రజలను మభ్యపెట్టే రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ రైతు వ్యతిరేక తీరును ప్రజలకు తెలియజేయడానికే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ రైతు సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ఈ రైతు సదస్సుకు హాజరవుతున్నారని తెలిపారు. డిక్లరేషన్లు ప్రకటించిన వరంగల్ నేలపైనే బీఆర్ఎస్ సమర శంఖం పూరించనుందని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు,రైతులు,ప్రజలు స్వచ్ఛందంగా భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని అరూరి రమేష్ పిలుపునిచ్చారు.

## నేడే ఎస్ ఐ ఓ జిల్లా బహిరంగ సభ



ఖమ్మం, మే 1( వాయిస్ టుడే ): స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రేపు 2 వ తారీఖు శనివారం సాయంత్రం 7.00 గంటలకు భక్త రామదాసు కళా క్షేత్రం నందు జిల్లా బహిరంగ సభ జరుగునని ఎస్ ఐ ఓ పట్టణ అధ్యక్షులు మతిన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సమావేశంలో స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు అబ్దుల్ హఫీజ్, ఎస్ ఐ ఓ రాష్ట్ర అధ్యక్షులు ఫరాజ్ అహ్మద్, జమాతే ఇస్లామీ హింద్ జాతీయ కార్యదర్శి హమీద్ మహమ్మద్ ఖాన్, , జమాతే ఇస్లామీ హింద్ తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ సాదిఖ్ అహ్మద్ పాల్గొని తమ అమూల్య సందేశం ఇస్తారని అన్నారు భారీ బహిరంగ సమావేశానికి ఖమ్మం జిల్లా నలుమూలల నుంచి విద్యార్థులు,యువకులు అత్యధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

## ఉద్యమాలే హక్కుల సాధనకు శరణ్యం



ఖమ్మం, మే 1 (వాయిస్ టుడే ): ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ఖమ్మం ప్రధాన తపాలా కార్యాలయం ముందు ఎన్ ఎఫ్ పి ఈ ( చీ ఖీ ్రా జు ) అరుణ పతకాన్ని రాష్ట్ర నాయకులు లెనిన్ శ్రీనివాస్, పెరుగు నాగేశ్వర్ రావు, ఎస్ వి రావు లు ఎగురవేశారు. ఈ సందర్భంగా లెనిన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమం పట్టించుకోకుండా, కార్మికులు హక్కులను హరించే కొత్త చట్టాలను తీసుకువచ్చి దేశ కార్మిక శ్రామిక వర్గాన్ని భయభ్రాంతులకు గురించేస్తూ ఉద్యోగ రక్షణ ఒక ఎండమావిగా తయారైనదని ఉద్యోగులుగా ఉనికి కోసం ఉద్యమిశీచాలని పిలుపునిచ్చారు. ఇంకా పెరుగు నాగేశ్వర్ రావు, బి రవీందర్, బండి సతీష్, ఎస్ వి రావు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగ వ్యతిరేక విధానాలను నిరసించా రు. ఈ కార్యక్రమం లో సురేష్, అబ్దుల్, ఆది, రాదా కృష్ణ, వెంకన్న, వీరయ్య తదితరులు పాలుగోన్నారు.



## స్ఫూర్తినిచ్చిన మేడే కవిసమ్మేళనం

ఖమ్మం,మే1 : ప్రపంచ కార్మిక దినోత్సవం, కవి బుక్కా సత్యనారాయణ జన్మదినోత్సవంవికాస వేదిక సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం బస్సు డిపో పక్కన ఒక అపార్ట్మెంట్ సెల్లార్ లో రెంటాల చిన్న హుస్సేన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో అతిధులు గా నామవరపు కాంతేశ్వర్ రావు, కొలికొండ అజయ్ కుమార్, తోటపల్లి సృజన్ కుమార్, లెనిన్ శ్రీనివాస్, తిరునగరి శ్రీనివాస రావు, బుక్కా సత్యనారాయణలు మేడే యొక్క ప్రాధాన్యతను కార్మికులు ఎనిమిది గంటలకు పనికోసం చేసిన పోరాట స్ఫూర్తిని తెలియజేశారు. మన దేశం లో కార్మికులు కర్షకులు కష్టజీవుల హక్కులు కాలరాయబడుతూ వున్నాయని ప్రశ్నిశీచే గొంతులకు సంకెళ్లతో బిగి స్తున్నారని స్వాతంత్ర్యం వచ్చాక కూడా స్వేచ్ఛ దూరమైనదని పోరాడి సాధించిన హక్కులు ఎండమావులుగా మారాయని సంపన్నులకీ దోచిపెట్టే నీతి కొనసాగుతుశీదని వికాస వేదిక సాహిత్య సంస్థ ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్ తెలియజేశారు. కవిసమ్మేళ్లనం కు యడవల్లి శైలజ అధ్యక్షులుగా, పంజాల ఐలయ్య సమన్వయ కర్తగా సీతాలా నాయక్, మలిశెట్టి కృషమూర్తి, చింతమళ్ళ సునీత అతిధులుగా నిర్వహించిన కార్యక్రమం లో కవిత్వం పరుగులు పెట్టించారు సలాం, వై రాజేందర్, కృష్ణారావు, కట్టేకోల చిన్న నరసయ్య, యాదగిరి, సంగయ్య, రౌతు రవి, నరసింహ చారి మొదలుగు వారు కవితా గానం చేశారు. వివిధ రంగాల కార్మికులను నల్ల కృష్ణ మూర్తి, శైలు,మందుల వీరభద్రం, గరిడేపల్లి శోభనాద్రి, బుర్ర వెంకటేశ్వర్లు లను ఘనంగా సత్కరించారు.

# అమెరికా యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం!

## పి రంగారావు సిపిఐ (ఎంఎల్)

ఖమ్మం, మే 1( వాయిస్ టుడే ): మే డే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడాలని అరబ్ దేశాల్లో ఆయిల్ కంపెనీలపై ఆధిపత్యం కోసం అమెరికా ఇజ్రాయిల్ ఇరాన్ పై చేస్తున్న యుద్ధానికి వ్యతిరేకంగా కార్మికులు పోరాటాల నిర్వహించాలని పి రంగారావు పిలుపునిచ్చారు. ఖమ్మం నగరంలోని 140 మేడే సందర్భంగా కైకొండయిగూడెం బల్లేపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో మేడే జెండాలు ఆవిష్కరించుకొని ఎన్టీఆర్ సర్కిల్లో రంగారావు చే జెండా ఆవిష్కరణ చేసి అనంతరం సభ నిర్వహించడం జరిగింది ఈ సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పి రంగారావు పాల్గొని మాట్లాడుతూ.. చికాగో అమరవీరులు చిందించిన రక్తంతో తడిసిన ఎర్రజెండే మేడే జెండా 8 గంటల పని దినం అమలు చేయాలని, పనికి తగిన ప్రతిఫలం ఇవ్వాలని, పని స్థలాల్లో మెరుగైన పరిస్థితులు కావాలని, పెట్టుబడిదారుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన రోజే మే డే అని అన్నారు.

ప్రపంచంలో తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడానికి అమెరికా సామ్రాజ్యవాదం అరబు దేశాలలో ఆయిల్ పై ఆధిపత్యం చలాయించడానికి ఇజ్రాయిల్ని ఉపయోగించుకొని ఇరాన్ పై దాడి చేయడం దుర్మార్గమైనదని ఈ యుద్ధం వల్ల భారతదేశంలో ఉన్నటువంటి పేదవాళ్లకు కార్మిక వర్గానికి నష్టాలు ఏర్పడుతున్నాయని దేశంలో అనేక మందిని నిరుద్యోగులుగా తయారు చేస్తున్నటువంటి స్థితి నేడు ఉన్నదని దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాటాల నిర్వహించాలని వారు పిలుపునివ్వడం జరిగింది టియుసి ఐ



ఖమ్మం జిల్లా కార్యదర్శి జి రామయ్య పాల్గొని మాట్లాడుతూ 1886 సంవత్సరంలో మే 1న శ్రామిక వర్గ,కార్మిక వర్గ పోరాట దినంగా పాటించాలని నిర్ణయించారన్నారు. కార్మికుల త్యాగంతో, రక్త తర్పణతో ఎరుపెక్కిన జెండానే సుత్తి కొడవలి జెండా,కార్మిక జెండా అన్నారు. ఆ పోరాట ఫలితమే ప్రపంచవ్యాప్తంగా నేడు ఎనిమిది గంటల పని దినం అమలవుతున్నది అన్నారు. మే డే స్ఫూర్తి కి భిన్నంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులు పోరాడి, రక్తతర్పణతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను సవరించి, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకువచ్చిందన్నారు. మేడే పోరాట స్ఫూర్తితో నేడు కార్మిక వర్గంపై పెరుగుతున్న పనిభారానికి, పనిగంటల పెంపుకి, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.

అనంతరం అమరయ్య హోటల్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ నుండి ఇల్లందు క్రాస్ రోడ్డు వరకు కార్మికులు ఎర్రజెండాలు చేత పట్టుకొని భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది ఈ ప్రదర్శనలో నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి అమెరికా యుద్ధోన్మాదాం నశించాలి సమాన పనికి సమాన వేతన ఇవ్వాలని నినాదాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు )రాష్ట్ర కార్యదర్శి శిరోమణి సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం నగర కార్యదర్శి శోభ. పి వై ఎల్ ఖమ్మం జిల్లా కార్యదర్శి భరత్ పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ టి యు సి ఐ ఖమ్మం నగర కార్యదర్శి కే శ్రీనివాస్ నాయకులు పేరబోయిన వెంకన్న బొమ్మకంటి రమేష్ జలగం రాంబాబు శ్రీను చంద్రయ్య గొడుగు రాంబాబు యాకూబ్ కృష్ణ దాసు తిరుపయ్య రామరాజు శోభన్ సైదులు నాగరాజు ఆనందరావు ప్రసాదు పాక లింగయ్య వెంకన్న అర్జున్ అరుణోదయ జిల్లా అధ్యక్షులు గద్దం లక్ష్మణ్ జిల్లా నాయకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### రైతులు ఎలాంటి ఆందోళన

## చెందాల్సిన అవసరం లేదు

### జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



ఖమ్మం, మే 01(వాయిస్ టుడే ): మొక్కజొన్న కొనుగోలు విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ రైతులకు భరోసా కల్పించారు. జిల్లా కలెక్టర దివాకర టీఎస్ పాలేరు నియోజక వర్గం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మధిర నియోజకవర్గం లోని చింతకాని మండలం నాగులవంచ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని, అలాగే మధిర వ్యవసాయ మార్కెట్ యార్డు లోని కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నుల వరకు మొక్కజొన్న రావడం జరుగుతుందని తెలిపారు. అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో ప్రైవేట్ మార్కెట్‌లో ధరలు పడిపోవడంతో రైతులు పెద్ద ఎత్తున కొనుగోలు కేంద్రాలకు వస్తున్నారని, దీంతో ఒక్కసారిగా కొనుగోలు కేంద్రాలపై ఒత్తిడి పెరిగిందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని మౌళిక సదుపాయాలు తక్షణం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రవాణా, హమాలీ సంబంధిత సమస్యలు ఎలాంటి పరిస్థితుల్లోనూ తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. మార్కెట్ యార్డుల్లోకి వచ్చే నాణ్యమైన మొక్కజొన్నను మద్దతు ధరతో 2--3 రోజుల్లో కొనుగోలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వాతావరణంలో మార్పుల కారణంగా అకాల వర్షపాతం వలన మొక్కజొన్న ఆలస్యం చేయకుండా ఎప్పటికప్పుడు తూకం చేసి సురక్షితంగా నిల్వ చేయాలని తెలిపారు. పంట దిగుబడి అధికంగా ఉన్న ఈ సమయంలో రైతులకు అన్ని విధాలుగా అధికారులు సహకరించాలని కలెక్టర్ సూచించారు. మొక్కజొన్న నిల్వపై అన్ని మార్కెట్ యార్డుల్లో సమాంతరంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు కొనుగొలు ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు. అకాల వర్షాలకు ముందస్తు చర్యల్లో భాగంగా గన్నీబ్యాగులు, టార్పాలిన్ కవర్ లు అందుబాటులో ఉంచుకొని అప్రమత్తంగా ఉండాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి అలీమ్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ సెక్రటరీ పీ.వీరాంజనేయులు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, ఎదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పి.అనిత, మధిర మార్కెట్ కమిటి చైర్మెన్ బండారు నరసింహారావు, ఆర్డీఓ శ్రీనివాస్, మధిర తహసీల్దారు రాంబాబు, ఖమ్మం రూరల్ తహసిల్దార్ వినయేందర్ రెడ్డి, చింతకాని తహసీల్దారు పి.బాబ్జీ ప్రసాద్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ కార్మికుల హక్కుల సాధనకై కృషి

తొర్రూరు, మే 1 వాయిస్ టుడే : ఆర్టీసీ కార్మికుల హక్కుల సాధనకై కృషి చేస్తామని తొర్రూరు ఆర్టీసీ జేఏసీ చైర్మన్ జిలుకర యాదగిరి తెలిపారు. డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో జేఏసీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘ నాయకులతో కలిసి చైర్మన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.... అమెరికా దేశంలో చికాగో నగరంలో 1986లో 12 గంటల పని తగ్గించి 8 గంటల పని అమలు కోసం కార్మికులు చేసిన పోరాటమే మే డే అన్నారు. ఈ పోరాటంలో అనేక మంది కార్మికులు పోలీసులు కాల్పుల్లో మరణించినప్పటికీ పోరాటం సాగించడంతో నాటి అమెరికా ప్రభుత్వం దిగివచ్చిందని అన్నారు. ఈ ఘటన తర్వాత ప్రపంచంలోని అనేక కార్మికుల జీవితాల్లో మార్పులు జరిగాయని అన్నారు. ఉత్పత్తిలో భాగమై జాతి సంపదను సృష్టిస్తున్న సబ్బండ కులాల శ్రామికుల, పరిశ్రమలు తదితర రంగాల్లో పనిచేసే కార్మికుల రెక్కల కష్టానికి వెలకట్టలేమని, వారి త్యాగం అసామాన్యమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జి రమేష్, ముఖ్య సలహాదారులు ఆర్ఎస్ కుమార్, ఎంకే రావు, ప్రతినిధిలో వెంకటయ్య, యాకయ్య, దర్గయ్య, వెంకటేశ్వర్లు, చింతం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖను సన్మానించిన శామంతుల శ్రీనివాస్



వరంగల్ ( వాయిస్ టుడే ) మే 01 ట తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మనవడు శ్రేహన్ష పటేల్ చెస్ పోటీలలో రెండు ప్రపంచ గిన్నిస్ రికార్డులు సాధించిన సందర్భంగా కాంగ్రెస్ వరంగల్ జిల్లా లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ ప్రతేక అభినందనలు తెలుపుతూ మంత్రి సురేఖను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా శామంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ అతి చిన్న వయసులో చెస్ లో ప్రపంచ మేధావి గా శ్రేయన్ష పటేల్ గిన్నిస్ రికార్డు సాధించడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమం లో మహిళ నాయకురాలు రావుల విజయరాంచేందర్, పట్టూరి సుధాకర్, మధు, వెంకన్న, రాజు, రాధికా, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉండాలి

## అదనపు కలెక్టర్ శ్రీజ

ఖమ్మం , మే 1 ( వాయిస్ టుడే ): కార్మికుల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన మే డే వేడుకల్లో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు భావజాలానికి నిలయంగా ఉండి అనేక మంది నాయకులను అందించిందని తెలిపారు. తమ హక్కుల కోసం పోరాడటం కమ్యూనిస్టు భావజాలం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. కార్మిక రంగంలో మహిళల భాగస్వామ్యం ఎక్కువగా ఉన్నప్పటికీ, కార్మిక సంఘాలలో వారు చురుకుగా పాల్గొనడం పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరికీ కార్మిక చట్టాల ప్రకారం హక్కులు ఉంటాయని చెప్పారు. స్వాతంత్ర్యం తర్వాత గత 80 ఏళ్లలో కార్మికుల జీవన ప్రమాణాల్లో గణనీయమైన మార్పులు వచ్చాయని, పేదరికాన్ని తగ్గించడంలో విద్య కీలక పాత్ర పోషించిందన్నారు. కుల, మత, ఆర్థిక భేదాలు లేకుండా అనేక మంది విద్య ద్వారా ఉన్నత స్థాయికి ఎదిగారని తెలిపారు.

ప్రస్తుతం కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలులో ఉన్నాయని, ఇతర దేశాలతో పోలిస్తే మన దేశంలో కార్మికులకు మెరుగైన సదుపాయాలు ఉన్నాయని



పేర్కొన్నారు. ఎనిమిది గంటల పని విధానం కచ్చితంగా అమలు కావాలని, పని సమయం తర్వాత ఉద్యోగులను ఇబ్బంది పెట్టకూడదని, ఎవరి శ్రమనూ దోపిడీ చేయరాదని అన్నారు. ఇటీవలి కాలంలో మానవ శ్రమ విలువ తగ్గుతున్నదని, ఈ పరిస్థితి మారాలని సూచించారు. మనిషిని మనిషిగా గౌరవించినప్పుడు ప్రత్యేక కార్మిక చట్టాల అవసరం తగ్గుతుందని, "పని దైవం" అనే భావనను ప్రతి ఒక్కరూ ఆచరించాలని చెప్పారు. కార్మిక సంక్షేమ పథకాలు కచ్చితంగా అమలు కావాలని, అనర్హులకు లబ్ధి అందకుండా చూడాలని, ప్రజల సొమ్మును సమర్థవంతంగా వినియోగించాలని అధికారులకు సూచించారు. విదేశీ ఉపాధి కోసం టామ్‌కామ్ ద్వారా భాషా శిక్షణ, స్థానిక నిబంధనలు, అవసరమైన నైపుణ్యాలు అందించి, కార్మికులకు రక్షణ కల్పిస్తున్నామని తెలిపారు. జిల్లా నిరుద్యోగ యువత జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రస్తుతం నైపుణ్యాలు ఉన్నవారికి ఎక్కువ ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని, ఆధునిక అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించేందుకు ఏటీసీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్మిక కుటుంబాల్లో నిరుద్యోగులు టామ్‌కామ్, ఏటీసీ, డీఈఈటీ సేవలను వినియోగించు కోవాలని పిలుపునిచ్చారు. గత ఏడాదిలో కార్మిక శాఖ పలు కార్యక్రమాల ద్వారా 7,498 మంది కార్మికులకు రూ.35 కోట్లు 38 లక్షల విలువైన సహాయం అందించిందని వెల్లడించారు. అనంతరం 2025-26 సంవత్సరానికి సంబంధించిన కార్మిక శాఖ విజయాల పుస్తకాన్ని అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప కార్మిక శాఖ కమీషనర్ కె. విజయభాస్కర రెడ్డి, జిల్లా ఉపాధి కల్పన అధికారి యన్. మాధవి, సంబంధిత అధికారులు, వివిధ శాఖల అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు, విద్యార్థిని, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం





## కాజీపేటలో ఘనంగా ప్రపంచ మే డే వేడుకలు

## కార్మిక సంఘాల భవనానికి రూ.10 లక్షల గ్రాంట్ ప్రకటన

## పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

## దివంగత కార్మిక నాయకుడు గబ్బెట ఎల్లేష్‌కు నివాళులు

కాజీపేట,వాయిస్ టుడే: కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని..కార్మికుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని వరంగల్ పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే) సందర్భంగా కాజీపేట బాపూజీ నగర్ చౌరస్తాలో కాజీపేట కార్మిక సంఘాల గౌరవ అధ్యక్షుడు మైసరపు సిరిల్ లారెన్స్ ఆధ్వర్యంలో జరిగిన కార్మిక దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మే డే జెండాను ఆవిష్కరించి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర అత్యంత కీలకమైందని పేర్కొన్నారు. కాజీపేట పలు కార్మిక సంఘాల యూనియన్ సభ్యులతో పాటు ట్రై సిటీ ఆటో యూనియన్ సభ్యులకు వ్యక్తిగత భీమా సదుపాయం కల్పించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

కార్మిక సంఘాల భవన నిర్మాణానికి రూ.10 లక్షల వరకు ఆర్థిక సహాయం,ట్రై సిటీ ఆటో యూనియన్ సభ్యుల్లో 100 మందికి గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం,ఆటో డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్సులు, ట్రాన్స్‌పోర్ట్ బ్యాడ్జీలు త్వరితగతిన మంజూరు,వెనుకబడిన కార్మికుల పిల్లలకు రాజీవ్ యువశక్తి పథకం ద్వారా విద్యా రుణ సౌకర్యం కల్పించేందుకు సహకారం వంటి పలు కీలక,సంక్షేమ హామీలను ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి. అజీజ్ ఖాన్,కార్పొరేటర్లు జక్కుల రవీందర్,విజయశ్రీ సయ్యద్ రజాలీ,ఎం.డి. అంకూస్,మాజీ అధ్యక్షుడు దొంగల కుమార్, ట్రై సిటీ ఆటో యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి నర్మెట మధుకర్,కోశాధికారి జెరిపోతుల వెంకన్న, కార్మిక సంఘాల ప్రతినిధులు,మైనార్టీ నాయకులు,మునిసిపల్ కార్మికులు,ఆటో డ్రైవర్లు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,యువకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

### దివంగత కార్మిక నాయకుడికి నివాళులు..

జనవరి 1వ తేదీన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కాజీపేట పట్టణ పెయింటర్స్ యూనియన్ అధ్యక్షుడు గబ్బెట ఎల్లేష్ చిత్రపటానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు,కార్మికులు ఎల్లేష్ ఆత్మకు శాంతి కలగాలని కాసేపు మౌనం పాటించారు. ఎల్లేష్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ,ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు.

### మే డే సందర్భంగా కార్మికులకు ఘన సన్మానం..

కాజీపేట 62వ డివిజన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వీఎ సమతా రాజు ఆధ్వర్యంలో డివిజన్ కు సంబంధించిన పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వీఎ సమతా రాజు మాట్లాడుతూ దేశం ప్రతి వర్గంలో ముందు ఉండాలంటే కార్మికుల కృషి ఎంతో విశిష్టమైనదని,వారి కష్టానికి తగిన ప్రతిఫలం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని,మొన్నటికి మొన్న ఆర్టీసీ కార్మికులు చేసిన సమ్మెను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 11% పి.ఆర్.సి పెంచిన విషయం ఈ సందర్భంగా గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి ప్రభుత్వ,ప్రైవేటు కార్మిక విభాగాలకు తగిన ఫలితం మన ప్రభుత్వం సమకూరుస్తుందని తెలిపారు.



## అందరూ భక్తి భావం పెంపొందించుకోవాలి

### టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి

తొర్రూరు, మే 1 వాయిస్ టుడే : అందరూ భక్తి భావం పెంపొందించుకోవాలని, ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని వెలికట్ట గ్రామంలో నిర్వహించిన సవారు లచ్చమ్మ పండుగ వేడుకలో ఝాన్సీరెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని తప్పనిసరిగా పెంపొందించుకోవాలన్నారు. గ్రామ దేవతల ఆశీస్సులతో ఎలాంటి అడ్డంకులు లేకుండా నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరంగా విశ్వాసం, సంకల్పంతో సమగ్రాభివృద్ధిని చేపడుతామని ఆకాంక్షించారు. నియోజకవర్గంలోని పాలకుర్తి దేవస్థానం, సన్నూరు వెంకటేశ్వర స్వామి దేవస్థానం, ప్రతిపక్షాలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి ఆపబోమని తెలిపారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు తొలి విడతలో కట్టించి ఇస్తున్నామని తెలిపారు. పేదలకు సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,జక్కా మహబూబ్ రెడ్డి, ముద్దం మహబూబ్ రెడ్డి, వద్లకొండ కుమార్,దళిత రత్న సోమారపు ఐలయ్య, ప్రతి కంఠం దేవేందర్ రాజు,పబ్బాల రాము, వీరమనేని రమేష్,స్థానికులు పాల్గొన్నారు.




## కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

తొర్రూరు, మే 1 వాయిస్ టుడే : కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రభుత్వ ధ్యేయమని తోరూర్ మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా తొర్రూరు పట్టణంలో వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాలలో పాల్గొని జెండాలను ఆవిష్కరించి కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చైర్మన్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో, దేశ అభివృద్ధిలో కార్మికుల శ్రమకు అపారమైన ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. ప్రతి రంగం అభివృద్ధి వెనుక కార్మికుల కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం కృషి చేయాలని అన్నారు.తొర్రూరు పట్టణ అభివృద్ధిలో పారిశుద్ధ్య కార్మికులు, నిర్మాణ కార్మికులు, వివిధ రంగాల కార్మికులు అందిస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. కార్మికుల సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో: కౌన్సిలర్లు ముద్దసాని సురేష్,పేర్ల జంపన్న, టియుసిఐ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి, సిపిఐ నాయకులు తమ్మిర విశ్వేశ్వరరావు, ఓమ బిక్షపతి, శ్రీమన్నారాయణ, సిఐటియు నాయకులు ఎండి యాకుబ్, యాకయ్య, సారయ్య,కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.ం



## జిల్లాలో ఆర్వోబీ పనులపై కలెక్టర్ సమీక్ష

### కరుణపురం ఆర్వోబీ అలైన్ మెంట్ ప్రాజెక్ట్ రిపోర్టు అందజేయాలి

### హాజరైన జాతీయ రహదారులు,రైల్వే,ఆర్ అండ్ బీ, కుడా అధికారులు

హనుమకొండ,వాయిస్ టుడే:లి హనుమకొండ లోని కుడా కార్యాలయంలో జాతీయ రహదారులు,రైల్వే,రోడ్లు భవనాల శాఖ,కుడా అధికారులతో జిల్లాలో జాతీయ రహదారులు,ఆర్ఓబీల నిర్మాణ అభివృద్ధి పనులపై హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి శుక్రవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరుణాపురం వద్ద ఉన్న ఆర్వోబీ పాటు బావుపేట,కోమటిపల్లి ఆర్వోబీల సంబంధించిన పెండింగ్ అనుమతులపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. కరుణపురం వద్ద ఉన్న ఆర్వోబీ అలైన్ మెంట్ కు సంబంధించిన ప్రాజెక్ట్ రిపోర్టు ను అందజేయాలని కలెక్టర్ అన్నారు. కరుణపురం, బావుపేట, కోమటిపల్లి ఆర్వోబీ సంబంధించి చేపట్టనున్న పనులపై చర్చించారు. ఈ సమావేశంలో జాతీయ రహదారుల శాఖ అధికారి లింగయ్య,సికింద్రాబాద్ డివిజన్ రైల్వే డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ కౌశల్ పాండే,అధికారి దేవరాజ్,ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు,కుడా సీపీవో అజిత్ రెడ్డి,భూసేకరణ విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం పరిష్కారం పోరాడుదాం

### సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా మేడే



నర్సాపూర్ : ప్రపంచ కార్మిక దీక్ష దినం మేడే సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో హత్నూర మండలం దౌల్తాబాద్, కాసాల మల్కాపూర్ తుర్కల ఖానాపూర్ గుండ్ల మాచ్ నూర్ షాదుల్ నగర్ ముచ్చర్ల పన్యాల గ్రామాలు పలు పరిశ్రమలలో సిఐటియు. జెండా ఆవిష్కరణలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పి. మంగ,జిల్లా నాయకులు పి అశోక్ మాట్లాడుతూ 1886 సంవత్సరంలో చికాగో నగరంలో 8 గంటల పని దినం కావాలని డిమాండ్ చేస్తూ కార్మికులు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించారని పోలీసుల కాల్పుల్లో ఏడుగురు కార్మికులు రక్తా తర్పణం చేశారని కార్మికులు పెద్ద ఎత్తున పోరాడి తమ హక్కులు సాధించుకున్నారని అన్నారు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం గతంలో కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను మారుస్తూ నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తుందని యాజమాన్యాలు తమ ఈష్టానుసారంగా పని గంటలు పెంచుకోవడానికి అవకాశం కల్పిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు కనీస వేతనాలు అమలు కావటం లేదని అన్నారు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ ఎస్, ఐ పి ఎఫ్ మెడికల్ సౌకర్యం కల్పించాలని పెరుగుతున్న ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో మే డేస్ఫూర్తితో సమస్యల పరిష్కారం కోసం పోరాడుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు శేఖర్ వీరేశం షబ్బీర్ పోచయ్య ఇంద్రసేన బిక్షపతి పరిశ్రమ కార్మికులు గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.




## ముదిగొండలో ఘనంగా మేడే వేడుకలు

### ఎర్రజెండాను ఆవిష్కరించిన కార్మిక నాయకులు

ముదిగొండ మండలం మే 1 వాయిస్ టుడే: అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా ముదిగొండ మండల కేంద్రంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎర్రజెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు (జxఖ) మండల కన్వీనర్ కళ్యాణ్, గ్రామ సర్పంచ్ ఉపేందర్,మరియు, బట్టు పురుషోత్తం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్మికుల శ్రమతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని, వారి సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల యూనియన్ నాయకులు ఇరుకు వెంకటేశ్వర్లు, షేక్ హస్సేన్, పల్లెపొంగు రవి, కృష్ణ, ఉపేందర్, నాగేశ్వరరావు, మహేందర్ మరియు గ్రామపంచాయతీ వర్కర్లు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం కార్మికులు తమ ఐక్యతను చాటుతూ నినాదాలు చేశారు.

# మేడే స్ఫూర్తితో కార్మికహక్కులకై పోరాడుదాం

తొర్రూరు, మే 1 వాయిస్ టుడే : శ్రమనే ఆస్తిగా రెక్కలు ముక్కలు చేసుకుని బతుకుతున్న కార్మిక వర్గం140 వ మేడే స్ఫూర్తితో హక్కులకై పోరాడాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి పిలుపునిచ్చారు 140 మే డే సందర్భంగా శుక్రవారం తొర్రూరులోని పలు అనుబంధ యూనియన్ల జెండా ఆవిష్కరణ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పని గంటల పెంపు తో కార్మికుల రక్త మాంసాలని ఖర్చు చేస్తూ దనికి వర్గానికి ఆస్తులు పోగేయటానికేనని అన్నారు. ఇప్పటికే ప్రపంచ కుబేరులు తయారు చేసిన మోడీ ప్రభుత్వం వారి ధన దాహానికి కార్మికులను బలి పశువులు చేస్తున్నారని ఆరొపిశీచారు. పెరిగిన ధరలకనుగొనంగా కనీస వేతనం 26000 ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పును అమలు చేకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దొంగ నిద్రను నటిస్తున్నాయని అన్నారు. నూతన లేబర్ కోట్స్ అమలు వల్ల భారత రాజ్యాంగం ఇచ్చిన సంఘం పెట్టుకునే హక్కును కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని అన్నారు. ఏడుగురితో రిజిస్ట్రేషన్ అయ్యే యూనియన్ వందమంది ఉంటేనే ఇకపై యూనియన్ ఏర్పడుతుందని 99 మంది వరకు శ్రమ చేసే కార్మికులు ఇకపై హక్కులు లేకుండా రెండవ శ్రేణి పౌరులుగా మోడీ ప్రభుత్వం పరిగణిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ప్రజా పరిపాలన అంటున్నరేవంత్ రెడ్డి ప్రభుత్వం 76 కనీస వేతనాల జీవోలకు గెజిట్ ముద్రించి అమలు చేయడం లేదని ప్రశ్నించారు. 65 లక్షల మంది కార్మికులు ఈ జీవోల గెజిడ్ కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారని తెలిపారు. 140 మే డే స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఐక్యంగా సమరశీల పోరాటాలకు సిద్ధపడాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ కార్మికుల ఐక్యమతమే పోరాటాలకు బలం అని అన్నారు. ఆ పోరాటాలలో సంపూర్ణ మద్దతు సహకారాన్ని తెలియజేస్తుందని ప్రకటించారు. ఈ కార్యక్రమాల్లో టియుసిఐ జిల్లా కోశాధికారి కె సంపత్,ఏరియా అధ్యక్ష కార్యదర్శులు ఎండి షరీఫ్ , శ్రీరాం పుల్లయ్య, అర్వపల్లి వెంకన్న ,వేల్పుల మహేందర్, బైరి శ్రీనివాస్ ,వెంకన్న, వద్లకొండ లక్ష్మయ్య, యాకయ్య, సెగ్గం నరేష్, బల్ల దేవేందర్ ,స్వామి, గుండాల సోమనరసయ్య తదితరులు మున్సిపల్ ఆఫీస్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ,రామకృష్ణ టాకీస్ ఏరియా ,ఆర్టీసీ డిపో ఏరియాలలో జెండాలు ఆవిష్కరించి ప్రసంగించారు.





## క్రీడాకారిణి మహాలక్ష్మికి ఘనంగా సత్కారం

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా మే-01 వాయిస్ టుడే : ఖేలో ఇండియా కోకో సెంటర్ సుల్తానాబాద్ కు చెందిన రాష్ట్రస్థాయి క్రీడాకారిణి కాంపల్లి మహాలక్ష్మి పదవ తరగతి పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరిచింది. ఇటీవల విడుదలైన ఫలితాల లో ఆమె తన పాఠశాలలో స్కూల్ మొదటి స్థానం సాధించి ప్రతిభ చాటుకుంది. క్రీడల్లోనే కాకుండా విద్యలో కూడా మెరుగైన ప్రతిభ కనబరచడం ద్వారా మహాలక్ష్మి అందరి ప్రశంసలు అందుకుంది. రాష్ట్రస్థాయిలో పలుమార్లు కోకో క్రీడల్లో పాల్గొని తన ప్రతిభను నిరూపించిన మహాలక్ష్మిని ఖేలో ఇండియా కోకో సెంటర్ కోచ్ గెల్లు మధుకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె కృషిని కొనియాడుతూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా డివైఎస్ఓ సురేష్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ముత్యాల రవీందర్, స్పోర్ట్స్ సెక్రటరీ అమిరి శెట్టి తిరుపతి, పెద్దపల్లి జిల్లా టగ్ ఆఫ్ వార్ సెక్రటరీ సంపత్ కుమార్ తదితరులు పాల్గొని మహాలక్ష్మిని అభినందించారు. విద్యా, క్రీడా రంగాల్లో సమానంగా రాణిస్తూ మహాలక్ష్మి ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు.. ఈ కార్యక్రమంలో సిరిపురం రమేష్, మధుసూదన్ రెడ్డి, బైరగోని ప్రభాకర్, దర్శనాల రామచంద్రం, యూసఫ్ అలీ, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు..

## మేడే స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలి

**- సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు**



సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా మే-01 వాయిస్ టుడే : మేడేను పురస్కరించుకొని సిఐటియు ఆధ్వర్యంలో సుల్తానాబాద్ పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు అనంతరం రైస్ మిల్లు ఓనర్ అసోసియేషన్ వద్ద పతాకాలను ఆవిష్కరించి, సభ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు పాల్గొని, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూట నలభై సంవత్సరాల క్రితం ఎనిమిది గంటల పని దినం కోసం జరిగిన పోరాటం ఆధారంగా నేటి వరకు ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం అనేక పోరాటాలు, ఉద్యమాలు, నిర్వహించి హక్కులు, సౌకర్యాలు, చట్టాలు సాధించుకున్నదన్నారు. కానీ నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పోరేట్, మతోన్మాద విధానాల మూలంగా కార్మిక వర్గం కొత్త సవాళ్లను ఎదుర్కొంటున్నదని అన్నారు. ఇరవై తొమ్మిది కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ ను తెచ్చి కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చే వ్యవస్థను నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిందని, దానికి ప్రతిఘటనగా భారత కార్మిక వర్గం అనేక సమరశీల సమ్మెలు, పోరాటాలు నిర్వహించిందన్నారు. అయిన రెండు వేల ఇరవై ఆరు ఏప్రిల్ నుండి లేబర్ కోడ్స్ అమలు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చిందని, లేబర్ కోడ్స్ అమలు లోకి వచ్చిన కూడా భారత కార్మిక వర్గం తమ హక్కుల కోసం తిరుగుబాటు చేస్తుందని దానికి ఢిల్లీ సరిహద్దుల్లోని నోయిడా, గురుగ్రం ప్రాంతాల్లో సుమారు యాభై వేల మంది కార్మికులు సమ్మె చేస్తున్నారని, ఆ పోరాటశీపై నిర్బంధాన్ని ప్రయోగించి, వందలాది మందిని జైల్లో పెట్టారని, అయినా తమ వేతనాల పెంపుదల, కోసం పని పరిస్థితుల మెరుగుదల కోసం కార్మిక వర్గం మొక్కవోని ధైర్యంతో పోరాడుతుందని ఇది సహించలేని బిజెపి ప్రభుత్వం ఆ పోరాటాన్ని చిలువలు పలువలుగా చేసి ఆ పోరాటం వెనకాల పాకిస్తాన్ ఏజెంట్లు, దేశ వ్యతిరేక శక్తులు ఉన్నారని ఒక దుర్మార్గమైనటువంటి ప్రచారాన్ని చేస్తుందని, కడుపు ఖాళీ రోడ్ ఎక్కిన కార్మికుని పట్ల ఎంత అమానుషంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవర్తించడం అత్యంత హేయమైన చర్యని అన్నారు. అందుకే నోయిడా లో జరుగుతున్న యాభై వేల మంది కార్మికుల పోరాటానికి దేశవ్యాప్తంగా సిఐటియు సంఘీభావాన్ని మద్దతును కూడగట్టుతుందన్నారు. ఇలాంటి పోరాటాలు రాబోయే రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని, అందుకే మేడే అమరవీరులను గుర్తు చేసుకుని రాబోయే రోజుల్లో సమరశీల పోరాటాలకు కార్మిక వర్గం సన్నద్ధం కావలసిన అవసరం ఉందని, అదే చికాగో అమరవీరులకు అర్పించే నిజమైన నివాళులని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ ఆపరేటర్ల అధ్యక్షుడు తాండ్ర అంజయ్య, ప్రధాన కార్యదర్శి నౌండ్ల బ్రహ్మాచారి ఉపాధ్యక్షులు కొల్లూరు రాజు విలాస్ వీరగోని కిరణ్ గౌడ్ రైస్ మిల్ గుమస్తాల సంఘం అధ్యక్షుడు మాతంగి రాయమల్లు, పురం హరికృష్ణ శంకర్ గౌడ్ భగవాన్ కిషన్ రమేష్ రాజేష్ శ్రీనివాస్ పాషా అనుదీప్ ప్రశాంత్. లారీ డ్రైవర్స్ కొల్లూరు అంజయ్య ఎస్ డి మజీద్ ఎండి రహీద్ మహమ్మద్ ఎం శంకర్ మహిళా కార్మిక సంఘం నాయకులు శోభ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## అన్ని దానాలకన్న అన్నదానం గొప్పది

**- మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ**

**- మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు**

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా మే-01 వాయిస్ టుడే : అన్ని దానాల కంటే అన్నదానం ఎంతో గొప్పదని సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు అన్నారు. సుల్తానాబాద్ పట్టణానికి చెందిన కందుకూరి పద్మ- ప్రకాశ్ రావు పెద్దన్న దంపతుల చిన్న కుమారుడు చిరంజీవి, కందుకూరి సాయి అఖిల్ యూఎస్ఏ పుట్టినరోజును పురస్కరించుకొని శుక్రవారం స్థానిక మానసిక వికలాంగుల కేంద్రంలోని వికలాంగులకు అన్నదానం, పండ్లు, స్వీట్లు, టవల్స్ పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన బిరుదు రాధాకృష్ణ, మినుపాల ప్రకాష్ రావు లు మాట్లాడుతూ, పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాల సందర్భంగా హంగులు, ఆర్భాటాలకు పోకుండా పేదలకు, మానసిక వికలాంగులకు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవా భావాన్ని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కందుకూరి ప్రకాష్ రావు పెద్దన్న , కౌన్సిలర్ లు గాజుల రాజమల్లు, ఊట్ల వరప్రదీప్, మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, సామల హరికృష్ణ, కొమురవెల్లి భాస్కర్, యేల్లె రాజు, యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజ్ కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు..

# బుద్ధవనం ప్రపంచ బౌద్ధ శాంతి కేంద్రం





**పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

నాగార్జునసాగర్ మే 1 వాయిస్ టుడే: తెలంగాణ ప్రభుత్వం నాగార్జునసాగర్ లో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బుద్ధవనం ప్రపంచ బౌద్ధ పర్యాటక వారసత్వ కేంద్రముగా గుర్తింపు పొందిందని త్వరలోనే మరిన్ని అంతర్జాతీయ బౌద్ధారామాలు ఇక్కడ కొలువు తీరబోతున్నాయని పర్యాటక సాంస్కృతిక శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు అన్నారు. బుద్ధవనములో శుక్రవారం నిర్వహించిన 2570వ బుద్ధ పూర్ణిమ ఉత్సవాలను ముఖ్య అతిథిగా ఆయన హాజరై జాతకవనములో అన్ని హంగులతో ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ పార్కును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధవనాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రముగా తీర్చిదిద్దటానికి పూర్తిస్థాయిలో ప్రభుత్వం చేయూతనిస్తుందన్నారు. ఈ ప్రపంచానికి భారత్ అందించిన అనేక బహుమతుల్లో బౌద్ధమతం ప్రత్యేకమైనది అని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న లక్షలాదిమంది జీవితాల్లో బుద్ధ భగవానుని బోధనలు వెలుగులు నింపుతూనే ఉన్నాయి. గౌతమ బుద్ధుని జీవిత సందేశం ప్రస్తుత కాలానికి వర్తిస్తుంది ముఖ్యంగా శాంతి మనతోనే మొదలవుతుందని ఆయన బోధించారు మనల్ని మనం జయించుకోవడమే గొప్ప విజయం అని అన్నారు. ప్రస్తుతం ప్రపంచంలో ఉద్రిక్తతలు సంఘర్షణలు ఎదుర్కొంటున్న ఈ నేపథ్యంలో భగవానుని బోధనలు మరింత ప్రాముఖ్యత సంతరించుకున్నాయి మాధ్యమిక వాదాన్ని ప్రబోధించిన ఆచార్య నాగార్జున నడయాడినటువంటి నేల ప్రపంచ శాంతి కేంద్రంగా విరాజిల్లుతుంది. బుద్ధుని సందేశాన్ని బౌద్ధమతస్తులే కాదు మతాలకతీతంగా కులాలకు అతీతంగా అందరం పాటించాలి. నాగార్జునసాగర్ లో అంతర్జాతీయ స్థాయిలో బుద్ధవనం బౌద్ధ కేంద్రం అభివృద్ధి చెందనుంది. ప్రభుత్వం కేవలం పర్యాటక కేంద్రంగానే కాకుండా భిక్షువుల సాధనకు ధ్యానానికి అనువైన పుణ్యక్షేత్రంగా, ప్రపంచ శాంతి కేంద్రంగా ప్రభుత్వం తీర్చిదిద్దేటువంటి ప్రయత్నం జరుగుతది. మహాత్మా గాంధీ కూడా బుద్ధుని శాంతి, సహనం, ప్రేమ,సత్యాగ్రహంల ద్వారా మనకు స్వతంత్రాన్ని తెచ్చి పెట్టారన్నారు. రాష్ట్రంలో ప్రభాతభేరి కార్యక్రమం ద్వారా మానవుల రుగ్మతలను పోగొట్టడానికి సాంస్కృతిక శాఖ ద్వారా ప్రయత్నం చేస్తున్నమన్నారు. వియత్నాం దేశం నుండి 36 అడుగుల బుద్ధ విగ్రహాన్ని బుద్ధవనానికి బహుమతిగా రాబోతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలతో ఈ యొక్క ప్రాంతాన్ని ప్రతినిత్యం కూడా పర్యాటకులతో ఈ బుద్ధ వనం కళకళలాడే విధంగా కిటకిటలాడే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు. బుద్ధ వనములో మినీ శిల్పారామం ని ఏర్పాటు చేయనున్నట్లుగా ప్రకటించారు. అనంతరం ప్రత్యేక అతిథి పర్యటశాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ బుద్ధుని బోధనలు ఇప్పటికీ ఆచరణనీయమని, ఈ ప్రాంతంలో నడియాడిన రెండో బుద్ధునిగా పేరుగాంచిన ఆచార్య నాగార్జున స్ఫూర్తితో బుద్ధవనం రూపుదిద్దుకుందని అన్నారు. బుద్ధుడు నేర్పించిన అహింసవాదం, ధర్మం, వీటన్నిటిని కూడా మనం ఆచరించాల్సిన అవసరం ఉంది అన్నారు. ప్రపంచ మానవజాతికి సమస్యల పరిష్కారానికి పరిష్కారం కనుక్కున్న ఒక గొప్ప మహనీయుడు బుద్ధుడు అన్నారు. బుద్ధుని బోధనలు మనం ఆచరిస్తూ మన జీవితంలో ఎలాంటి సమస్య లేకుండా ముందుకు వెళ్లే విధంగా మనం అందరం కూడా వీటిని పాటించాలని కోరారు. సభకు అధ్యక్షత వహించిన స్థానిక శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి తన ప్రసంగంలో ప్రపంచస్థాయి బౌద్ధ పర్యాటక స్థావరం బుద్ధవనం తన నియోజకవర్గంలో ఉండటం, బుద్ధవనం అభివృద్ధిలో తాను భాగం పంచుకోవడం తన అదృష్టమన్నారు. ప్రపంచ మానవాళి దుఃఖాన్ని రూపుమాపటానికి చక్కటి బోధనలు అందించిన గౌతమ బుద్ధుడు ఈనాటి యువతరానికి ఆదర్శనీయుడు అన్నారు. పర్యాటకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్, తెలంగాణ టూరిజం ఎండి గౌతమి బుద్ధవనాన్ని పర్యాటకపరంగా మరింతగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశానికి ముందు మహాబోధి బుద్ధ విహార బిక్కు దమ్మ అతిథి సంఘపాల బంతే బుద్ధ పాదాలు వద్ద పుష్పాంజలి ఘటించిన అనంతరం మహాస్తుపంలో బుద్ధ జ్యోతులు వెలిగించి ధ్యానం చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బుద్ధ వనంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి బుద్ధ వనం ప్రత్యేక అధికారి మల్లెపల్లి లక్ష్మయ్య వివరించారు. ఈ సమావేశంలో తెలంగాణ పర్యాటక శాఖ డైరెక్టర్ రంజిత్ నాయక్, పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున్ రావు, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, పెద్దవూర తాసిల్దార్ కాశీం, ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి,బుద్ధవనం అధికారులు సుధన్ రెడ్డి, డాక్టర్ ఈమణి శివ నాగిరెడ్డి, శాసన, రవి చంద్రారెడ్డి, టీజీటీడీసీఈడి ఉపేందర్ రెడ్డి, నవ నలంద యూనివర్సిటీ ప్రొఫెసర్లు ఆచార్య రామ్ నక్షత్ర ప్రసాద్, పాలమూరు యూనివర్సిటీ ఉపకులపతి శ్రీనివాస్, శ్యాంసుందర్రావు,, ఇంజనీర్లు అజయ్, శ్రీనివాస్ రెడ్డి, నజీష్ తదితరులు పాల్గొన్నారు. బుద్ధ జయంతి సందర్భంగా కూచిపూడి నాట్యాచారిని క్రాంతి నారాయణ బృందం ప్రదర్శించినఛండాలిక నృత్య ప్రదర్శన అందర్నీ అలరించింది. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రముఖ సినీ ఫైటర్స్ రామ్ లక్ష్మణులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

## అంతర్జాతీయ కార్మిక దినోత్సవం వేడుకలు



సిరిసిల్ల, మే 01, (వాయిస్ టుడే) రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లోని లేబర్ అడ్డా లో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భం గా భవన నిర్మాణ కార్మిక సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు అక్కేనపెల్లి భాస్కర్ ఆధ్వర్యంలో కార్మిక జెండా కార్యక్రమం నిర్వహించారు. కార్మిక దినోత్సవం సందర్భం గా జిల్లా అధ్యక్షులు అక్కేనపెల్లి భాస్కర్ మాట్లాడుతూ, కార్మికులు అన్ని రంగాలలో రాణించాలి. శ్రమ శక్తి ని గౌరవించే ఒక చారిత్రక దినం 1886 లో షికాగో లో కార్మికులు 8 గంటల పని దినం కోసం చేసిన పోరాట జ్ఞాపకార్థం హక్కులు శ్రమను స్మరించుకుంటూ ఈ వేడుక జరుపుకోవడం జరిగిందని ప్రతి ఒక్కరూ, కార్మికులు ఎండలు తీవ్రంగా ఉన్నందున నీడ పట్టుకు ఉండి పని చెయ్యాలి. సందర్భా లను బట్టి పనులకు వెళ్ళాలి. అని తెలియ జేశారు. ఇట్టి కార్యక్రమం లో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అక్కెనపెల్లి భాస్కర్, నవీన్, ముస్తఫా, గణేష్, శ్రీనివాస్, శివకుమార్, తిరుపతి, అనీష్, శేఖర్, సాయి, శంకర్, మల్లేష్,రాజు,పద్మ.కాసింబి,జయ,మంజుల,హనుమవ్వ,రాధ, స్థానిక కార్మికులు పాల్గొన్నారు.



## జిల్లా సాండ్ కమిటీ సమావేశం

**నూతన ఇసుక రీచ్‌లపై మైనింగ్, నీటి పారుదల, భూగర్భ, వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష**

రాజన్న సిరిసిల్ల, మే 01, (వాయిస్ టుడే): ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఇతర నిర్మాణాలు స్థానిక అవసరాల కోసం గుర్తించిన నూతన ఇసుక రీచ్ లపై సమావేశం నిర్వహించారు. జిల్లా లో నూతన ఇసుక రీచ్ ల కోసం వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యం లో పలు ఇసుక రీచ్ లు పరిశీలించగా. దాని పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో శుక్రవారం మైనింగ్, నీటి పారుదల, భూగర్భ, వ్యవసాయ శాఖ అధికారులతో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ లెవెల్ సాండ్ కమిటీ (డీ ఎల్ ఎస్ సీ) సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మైనింగ్ శాఖ ఏడీ క్రాంతి కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, నీటి పారుదల శాఖ, భూగర్భ జల శాఖ అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



## ఐదో తేదీన జాబ్ మేళా

**నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

కరీంనగర్,మే 01(వాయిస్ టుడే):ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99వ రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు మే 5వ తేదీన మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కలెక్టర్ తన కార్యాలయంలో టాస్క్, ఎంప్లాయిమెంట్, ఇండస్ట్రియల్,స్పోర్ట్స్ శాఖల అధికారుల సమక్షంలో జాబ్ మేళా పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో జాబ్ మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలోనినిరుద్యోగ యువతీ యువకులు తమ ప్రతిభను ప్రదర్శించి మంచి ఉద్యోగాలను పొందాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్,జిల్లా ఉపాధి కల్పనా అధికారి తిరుపతిరావు,అధికారులు పాల్గొన్నారు




## దేశ పురోగమనంలో కార్మికుల కృషి ఎనలేనిది

**బారాస నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్**

కరీంనగర్,మే01(వాయిస్ టుడే): దేశం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్ళటంలో కార్మికుల శ్రమ మరువలేనిదన్నారు బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ అన్నారు. మేడేను పురస్కరించుకొని నగర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ రావు,బిఆర్ ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్ హాజరై గులాబీ జెండాను ఆవిష్కరణ చేసి కార్మికులకు మిఠాయిలను తినిపించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథితులు మాట్లాడుతూచికాగో నగరంలో అమరులైన కార్మికులకు స్మృతిగా మేడే దినోత్సవం ఏర్పడిందన్నారు. నగరంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు బొంకూరి రాములు ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాస్ రెడ్డిఆధ్వర్యంలో హమాలీ సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకల్ని ఘనంగా నిర్వహించారని కార్యక్రమంలో పాల్గొని కార్మికులకు శుభాకాంక్షలు తెలియచేయడం జరిగిందన్నారు. బిఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కార్మికుల కోసం ఎన్నో సంక్షేమాలు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు.

# కార్మికులకు అండగా ఉంటాం

**ప్రభుత్వ పథకాలపై కార్మికులకు అవగాహన పెంచాలి**

**బాల కార్మికులు లేని జిల్లాగా తీర్చిదిద్దాలి**

**ఏటీసీ,టామ్ కామ్‌ను సద్వినియోగం చేసుకోవాలి**

**కలెక్టర్ చిత్ర మిశ్రా**

**కలెక్టరేట్ ఆడిటోరియంలో మేడే వేడుకలు**



కరీంనగర్, మే 01(వాయిస్ టుడే):సమాజ అభివృద్ధిలో కీలకమైన కార్మికుల ఆరోగ్యం, భద్రతకు అన్ని విధాలుగా అండగా ఉంటామని కలెక్టర్ చిత్రా మిశ్రా భరోసానిచ్చారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో కార్మిక,ఉపాధి శిక్షణ,కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలో మే డే వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఅర్హులైన భవన నిర్మాణ రంగ కార్మికులను వెల్ఫేర్ బోర్డు కింద నమోదు చేయించాలని అధికారులను ఆదేశించారు.కార్మికులకు ప్రభుత్వం అందించే పథకాలు,నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు,అందించే ఆర్థిక సాయం వారికి తెలిసేలా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. బాయిలర్స్,ఫ్యాక్టరీ డిపార్ట్మెంట్ అధికారులు తరచుగా పరిశ్రమలను తనిఖీ చేస్తూ ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.నమోదు కాని పరిశ్రమలు గుర్తించి చట్ట పరిధిలోకి వచ్చేలా చూడాలన్నారు.వీధి వ్యాపారులు,గ్రిగ్, మున్సిపల్ తదితర విభాగాల్లో పనిచేస్తూ అసంఘటిత కార్మికులుగా నమోదు కాకుండా ఉంటే వెంటనే నమోదు చేయించాలని అధికారులను ఆదేశించారు.కార్మికులకు ఈఎస్ఐ ద్వారా అందుతున్న వైద్య సేవలు వివరిస్తూ కార్మికులు యజమాని మధ్య మంచి వాతావరణం ఉండేలా చూడాలన్నారు.18-40 ఏళ్ల కార్మికులను పీఎంఎస్వైఎం కింద నమోదు చేయించాలన్నారు. ఆపరేషన్ ముస్కాన్ లో మాత్రమే కాకుండా తరచుగా తనిఖీలు నిర్వహిస్తూ బాల కార్మికులు లేని జిల్లాగా కరీంనగర్ ను తీర్చిదిద్దాలని వివరించారు.కార్మికుల పిల్లలకు అందించే విద్య, అంగన్వాడి కేంద్రాల సేవలు వివరించాలన్నారు. ఉపాధి కల్పన శాఖ అందించే నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు పొందాలని కార్మికులకు సూచించారు. నైపుణ్యాలు కలిగిన కార్మికులకు టామ్ కామ్ ద్వారా విదేశాల్లో ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు వివరించారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల ఆరోగ్యం, కుటుంబ భద్రతకు పెద్దపీట వేస్తుందన్నారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ద్వారా నైపుణ్యాలు కల్పిస్తూ జపాన్, జర్మనీ,ఆస్ట్రేలియా తదితర దేశాల్లో ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు వివరించారు.మ్యాన్ హోల్ లో మనుషులకు బదులు యంత్రాలు ఉపయోగించేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ కార్మికులకు అన్ని వసతులు కల్పించాలన్నదే లేబర్ డే ఉద్దేశమన్నారు.అన్ని వర్గాల కార్మికుల హక్కులు రక్షించాలని పేర్కొన్నారు.మేయర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల శ్రమతోనే దేశం, రాష్ట్రం, నగరం అభివృద్ధి చెందుతుందన్నారు.శానిటేషన్ కార్మికుల నగరాన్ని శుభ్రం చేస్తుండటంతోనే మనం ఆరోగ్యంగా ఉంటున్నామని వివరించారు. వారి భద్రత,బీమా,సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.వేతన సవరణ చేపట్టి జీతాలు పెంచుతామని పేర్కొన్నారు.డిప్యూటీ మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి కలిసికట్టుగా కృషి చేద్దామని పేర్కొన్నారు. అంతకుముందు రాష్ట్ర కార్మిక శాఖ రూపొందించిన బ్రోచర్ ఆవిష్కరించారు. అనంతరం బెస్ట్ ఎంప్లాయిమెంట్ అవార్డులు,బెస్ట్ మేనేజ్మెంట్ అవార్డు,స్పెషల్ కేటగిరి పురస్కారాలు అందించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి,ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిప్యూటీ లేబర్ కమిషనర్ కోలా ప్రసాద్,జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ తిరుపతిరావు,ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్ గంగాధర్ రెడ్డి,మేయర్ కొలగాని శ్రీనివాస్,డిప్యూటీ మేయర్ సునీల్ రావు,ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ అశోక్,అధికారులు పాల్గొన్నారు.



## ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### 17 వ డివిజన్ కొత్తపల్లిలో ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశంలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్,మే 01(వాయిస్ టుడే): రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కార్పోరేషన్ కొత్తపల్లి 17 వ డివిజన్ లో పూర్తయిన మొట్టమొదటి ఇందిరమ్మ ఇల్లు లబ్ధి దారులు పెంటి శ్రీలత శ్రీకాంత్ ఇందిరమ్మ ఇల్లును సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి గృహ ప్రవేశం చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇల్లు లేని ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నదే రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.మొదటి విడతలో మంజూరైన లబ్దిదారులు పోను ఇంకా మిగిలిపోయిన లబ్ధిదారులందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి,గడ్డం శ్రీనివాస్,చిలుక హన్మంత రెడ్డి,గున్నాల రమేష్, చింతల శ్రీనివాస్ రెడ్డి,జేరిపోతుల వాసు,యాస్వాద రాజకుమార్,కొండం శ్రీనివాస్,సంగం మునిందర్,రాపర్తి రాజు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## చామనపల్లిలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

### జాలపెల్లి శ్రీనివాస్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేషన్ అధ్యక్షులు అంజన్ కుమార్



కరీంనగర్ రూరల్,మే 01(వాయిస్ టుడే): జిల్లాలలోని ప్రతి ఒక్కరికి పక్క ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కరీంనగర్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ అన్నారు.కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లి గ్రామంలో జాలపెల్లి శ్రీనివాస్ దంపతుల ఇందిరమ్మ ఇల్లు నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు,కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ హాజరై నూతన గృహంలోకి ప్రవేశిస్తున్న జాలపెల్లి శ్రీనివాస్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు.ఇంటి స్థలం ఉన్న నిరుపేదలకు రూ.5 లక్షల ఆర్థిక సహాయంతో పక్కా ఇల్లు నిర్మించి ఇస్తున్నామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మహిళల పేరు మీద ఇళ్లు మంజూరు చేస్తూ మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు అందుతుందని,ఈ పథకం ద్వారా లక్షలాది కుటుంబాలకు శాశ్వత భరోసా లభిస్తుందని అన్నారు. కరీంనగర్ జిల్లాలో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ దశలవారీగా ఇళ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు చావనపల్లి గ్రామం స్థానిక సర్పంచ్ ఐలయ్య, జాలపెల్లి విష్ణు,ధీకొండ గంగయ్య, దీకొండ శంకరయ్య,జాలపల్లి భూమయ్య,బుర్ర వెంకటేశం గౌడ్, కనకయ్య,సేవాదళ్ మాజీ జిల్లా చైర్మన్ ముస్తాక్ అహ్మద్,నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో ఘనంగా వైశాఖ పౌర్ణమి యజ్ఞం

కరీంనగర్,మే 01 (వాయిస్ టుడే): స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో వైశాఖ బుద్దపౌర్ణమి సందర్భంగా పౌర్ణమి యజ్ఞం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నా రెడ్డి,డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్,పులల శ్యామ్,యజ్ఞంలో పాల్గొనగా శంకర్ ఆర్యన్ పౌర్ణమి యజ్ఞం గావించారు. పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నా రెడ్డి మాట్లాడుతూ పౌర్ణమి రోజు పవిత్రమైనది,పౌర్ణమి రోజున ఆధ్యాత్మిక సాధనాలు,పూజలు చేయడం వల్ల విశేష ఫలితాలు కలుగుతాయని తెలిపారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బల్మూరి కరుణాకర్ రావు,గట్టు శ్రీనివాస్,కొత్తూరి ముకుందశీ,గట్టు రాంప్రసాద్,నడిపెల్లి దీన్ దయాల్ రావు,అప్పిడి వకుళ దేవి,డాక్టర్ చక్రవర్తుల రమణ చారి,ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు,రాపర్తి శ్రీనివాస్,తాటి రాజేశ్వర్ రావు, తణుకు మహేష్ పోలు సత్యనారాయణ,డాక్టర్ నాళ్ళ సత్య విద్యాసాగర్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## జ్యోతిబా పూలే విద్యార్థులను సత్కరించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

తిమ్మాపూర్,మే 01(వాయిస్ టుడే): 10వ తరగతి పరీక్షలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించిన మానకొండూర్ మహాత్మా జ్యోతిభా పూలే పాఠశాల విద్యార్థులకు మానకొండూరు ఎమ్మెల్యే,టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ అభినందించారు.తనను కలవడానికి ఎల్ఎండి కాలనీలోని ప్రజా భవన్ కు విచ్చేసిన సదరు విద్యార్థులను అభినందిస్తూ శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మానకొండూరు జ్యోతిబా పూలే పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.?



## మే 'డే' స్ఫూర్తితో ఉద్యమించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి

కరీంనగర్,మే 01(వాయిస్ టుడే): నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై,హక్కుల సాధనకై, అణచివేత,నిర్బంధం వెట్టి చాకిరికి వ్యతిరేకంగా అసమానతలు లేని,దోపిడీ లేనీ నవ సమాజంకై మేడే స్ఫూర్తితో ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి పిలుపునిచ్చారు. కోతి రాంపూర్ లోని సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయం ముకుంద లాల్ మిశ్రా భవన్ ఎదుట 140 వ మేడే సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ బానిసత్వానికి,శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా సమసమాజ నిర్మాణం కోసం,ఆర్థిక అసమానతలులేని రాజ్య స్థాపన కోసం కార్మిక వర్గం ఐక్యం కావాలన్నారు.పెట్టుబడుదారులు,కార్పొరేట్ శక్తుల దోపిడీకి వ్యతిరేకంగా మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం పోరాటాలు నిర్వహించాలన్నారు.స్వాతంత్రానికి పూర్వం కొట్లాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రద్దుచేసి, కార్మికులకు కట్టు బానిసలు చేసే నాలుగు లేబర్ కోడ్లను తెచ్చిందన్నారు.నాలుగు లేబర్ కోడ్లు రద్దు అయ్యే వరకు కార్మికులు ఐక్యంగా పోరాడాలన్నారు.కార్మిక అనుకూల చట్టాలను నిలబెట్టుకుంటూనే మరిన్ని సౌకర్యాలు కొరకు ఉద్యమించాలన్నారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక, ఫాసిస్ట్ స్వభావంతో దాడి చేస్తుందన్నారు. రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కు ప్రాథమిక హక్కు ప్రజాస్వామ్యం లౌకికత్వం స్ఫూర్తిని దెబ్బతీస్తుందన్నారు. మతసామరస్యాన్ని దెబ్బతీసి కార్మిక వర్గంలో విభజనలు తెచ్చి పెట్టుబడుదారులకు ప్రయోజనం కలిగేటట్లు చేస్తుందన్నారు.కనీస వేతనాలు సవరించకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు.అమరవీరుల రక్త తర్పణతో సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానంకు బదులు 12 గంటల పని దినం చట్టం చేసిందన్నారు.ఈ కార్మిక వ్యతిరేక చట్టాలను దేశంలో ఉన్న కోట్లాది కార్మిక వర్గం తిప్పికొట్టాలన్నారు. దేశంలో మతోన్మాదం తీవ్రంగా ప్రబలుతుందని ఇది ప్రజల ఐక్యతను దెబ్బతీస్తుందని, మతోన్మాదాన్ని ప్రతిఘటించేందుకు ఐక్య ఉద్యమ పోరాటాలు నిర్మించాలన్నారు. బిజెపి మతోన్మాదం విధానాలను తిప్పికొడుతూ కార్మిక వర్గ ఐక్యతను చాటాలన్నారు.అమెరికా యుద్ధం మాదానికి వ్యతిరేకంగా గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గిట్ల ముకుంద రెడ్డి,గుడి కందుల సత్యం,జిల్లా కమిటీ సభ్యులు ఉప్పునుటి శ్రీనివాస్,జి. రాజేశం,డి నరేష్ పటేల్ జిల్లా నాయకులు గజ్జల శ్రీకాంత్,పుల్లెల మల్లయ్య,పున్నం రవి, కాంపెల్లి అరవింద్,కవ్వంపల్లి అజయ్, ఆకాష్,శివ,చెలికాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

# 50 రోజుల సమ్మెను పట్టించుకోని గత ప్రభుత్వం, 2 రోజుల్లోనే పరిష్కరించిన కాంగ్రెస్ సర్కార్

**కరీంనగర్ వన్ డిపోలో ఆర్టీసీ జెండా ఆవిష్కరించిన కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్**



కరీంనగర్, మే 01(వాయిస్ టుడే): అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే రోజును పురస్కరించుకొని అన్ని ఆర్టీసీ డిపోలు,బస్టాండ్లలో కార్మికులతో కలిసి సంబరాలు నిర్వహించాలని రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇచ్చిన పిలుపు మేరకు కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ బస్టాండ్ లోని వన్ డిపో వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు,కార్పొరేటర్ వైద్యుల అంజన కుమార్ హాజరై ఆర్.టి.ఎ మెంబర్ పడాల రాహుల్, కార్మిక సంఘం నేత జక్కుల మల్లేశం, టి.ఆర్.రెడ్డితో కలిసి ఆర్టీసీ కేంద్రంలో మేడే జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ మే 1అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా యావత్తు కార్మిక లోకానికి కాంగ్రెస్ పార్టీ పక్షాన శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఆర్టీసీ కార్మికుల డిమాండ్లు, సమస్యల పరిష్కారంలో భాగంగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క,రాష్ట్ర మంత్రివర్గం 15 గంటలు చర్చించి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం, 11శాతం ఫిట్‌మెంట్ తో జీతాల పెంపు,కార్మిక సంఘాల ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్,పెండింగ్ పీఎఫ్,గ్రాట్యుటీ సమస్యల పరిష్కారం,55 ఏళ్ల రిటైర్మెంట్ నిర్ణయం రద్దు,30 మంది బదిలీలు రద్దు,ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం,11శాతంపిఆర్సి పెంపు, కార్మిక సంఘాల ఎన్నికలకు అనుమతి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నేడు మే డే ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కరీంనగర్ ఆర్టీసీ 2 డిపో వద్ద ఆర్టీసీ కార్మిక సోదరులతో కలిసి మే డే సంబరాలను జరుపుకోవడం జరిగింది,ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి ఆర్టీసీ కార్మికులకు మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. యావత్ కార్మిక లోకానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అనడానికి ఇంతకంటే పెద్ద నిదర్శనం మరొకటి లేదు 50 రోజుల సమ్మె చేసినా నాటి ప్రభుత్వం పట్టించుకోలేదు. కానీ సమ్మె ప్రారంభించిన కేవలం రెండు రోజుల్లో నేటి ప్రజా పాలన ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సాధక బాధకాలను అర్థం చేసుకొని వారి డిమాండ్లను పరిష్కరిస్తూ నిర్ణయం తీసుకోవడం పట్ల ఆర్టీసీ కార్మికుల,కర్షకుల పక్షాన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ నాయకులు జక్కుల మల్లేశం, టి ఆర్ రెడ్డి,ఎస్ ఎస్ శ్రీధర్,ఎం కె ప్రేమ్ సంపత్, రాజేశం,కాంగ్రెస్ నాయకులు యం.డి.ఇమ్రాన్,పొన్నం శ్రీనివాస్, పెంట శేఖర్, యం.డి.వసీం,ఆసీఫ్, సుంకరి గణపతి, యం.డి.లయీక్, అరుణ్,ఇమ్రాన్ ఘని,గడప శ్రీను, సిరిపురం మనోజ్ కుమార్,ఆర్టీసీ డ్రైవర్లు,కండక్టర్లు,కార్మికులు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**